ANDHRA JYOTI, Vijayawada. Regd. No. 373

File Copy
Dept. of Information and Public Relations, Hyd. A. P.

Telephone : 1343

బంగారాట్టు

	ఎంబోస్డ్ బార్	కాస్టెడ్ బార్
	రూ. నా పై	రూ. నా పై
సంవత్సరానికి	28.00	31.00
ఆరు మాసాలకు	14.00	13.50
మూడు మాసాలకు	7.00	7.00
ఒక మాసానికి	2.40	2.65

సర్క్యులేషన్ మేనేజర్,
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

120312

ప్రాసెస్ బ్లాకులు
ఆటోస్, లైన్ బ్లాకులు
సకాలంలో చేయియ్యగలము
సర్క్యులేషన్ మేనేజర్, ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2

సంపుటి 3 : : సంచిక 303 | విజయవాడ, మే 16, 1963 గురువారం | 6 పేజీలు : : 7 నయాపైసలు

కాశ్మీర్ సమస్యపై ఢిల్లీలో ఆరవ ఘట్టం చర్చల ప్రారంభం

75 నిమిషాలసేపు ఇండియా, పాకిస్తాన్‌ల మంత్రులు స్వర్ణసింగ్, భుట్టోల సమావేశం

'కొత్త ప్రతిపాదనలను' కూడా పరిశీలిస్తున్నట్టు భారత ప్రతినిధివర్గం నాయకుని ప్రకటన

న్యూఢిల్లీ, మే 15—

కాశ్మీర్, తదితర సమస్యలపై ఇండియా, పాకిస్తాన్‌ల మధ్య మంత్రుల స్థాయిలో నేడిక్కడ ఆరవ ఘట్టం చర్చలు ప్రారంభమైనవి.

కొత్త ప్రతిపాదనలను గురించి కూడా పరిశీలన జరుగుతున్నదని ఇండియా ప్రతినిధివర్గ నాయకుడు సర్దార్ స్వర్ణసింగ్ చెప్పారు.

ఈ చర్చలు 75 నిమిషాలసేపు జరిగినవి. కొలంబో సమావేశంలో ఉభయ ప్రతినిధి వర్గాల తరఫున ఇద్దరు చొప్పున సలహాదార్లు పాల్గొన్నారు.

ఆ సమ్మట పాక్ ప్రతినిధివర్గ నాయకుడు శ్రీ భుట్టో, ఇండియా ప్రతినిధివర్గ నాయకుడు శ్రీ స్వర్ణసింగ్ పదిహేను నిమిషాలపాటు వారిద్దరు మాత్రమే చర్చలు జరుపుకున్నారు.

చర్చలు నేటి సాయంత్రం అయిదు గంటలకు కొనసాగుతాయి.

రాష్ట్రపతి భవనంలో జరిగిన ఈ చర్చల ఆనంతరం ఇండియా ప్రతినిధివర్గం నాయకుడు సర్దార్ స్వర్ణసింగ్ పత్రికల వారితో మాట్లాడుతూ నేటి సాయంత్రం తిరిగి సమావేశం కానున్నా మనడానికిమించి తాను చెప్పగలిగింది లేదని అన్నారు.

కొత్త ప్రతిపాదన ఏదైనా పరిశీలనలో వున్నదా? అని ప్రశ్నించగా, కొత్త ప్రతిపాదనలు కూడా పరిశీలనలో కలవని చెప్పారు.

ఇద్దరు నాయకుల రహస్య సంభాషణ ఎంతసేపు సాగిందని ఒక విలేకరి ప్రశ్నించగా, తాను గడియారం వంక చూడలేదని శ్రీ స్వర్ణసింగ్ అన్నారు.

కాని, వారిద్దరు పదిహేను నిమిషాలసేపు సంభాషించుకున్నారని ఒక సలహాదారు చెప్పగా, "గొప్ప సంఘటనలు జరగడానికి ఈ వ్యవధి చాలు"నని శ్రీ భుట్టో అన్నాడు.

ఇండియా తరఫున కామన్వెల్త్ వ్యవహారాలశాఖ కార్యదర్శి శ్రీ వై. డి. గుండేవియా, పాకిస్తాన్‌లో హైకమిషనర్ శ్రీ పార్థసారథి సలహాదార్లుగా పాల్గొన్నారు.

పాకిస్తాన్ తరఫున విదేశాంగశాఖ డైరెక్టర్ జనరల్ శ్రీ ఎమ్. షాఫీ కర్ ఇండియాలో రాయబారి శ్రీ ఆగా హిలాలీ పాల్గొన్నారు.

పాకిస్తాన్ ప్రతినిధివర్గంలో మొదట ప్రకటించిన వట్టుకు కొందరు లేరు.

బ్రిగేడియర్ బిల్‌గ్రామి, పశ్చిమ పాకిస్తాన్ జల, విద్యుత్శక్తి అభివృద్ధి సంస్థ అధ్యక్షుడు శ్రీ ఘులాం ఇషాక్ ఖాలేదు.

హిందూమహాసభ సభ్యుని అసమ్మతి ప్రదర్శన

ఈ సంభాషణలకు వ్యతిరేకంగా ఒక హిందూమహాసభ కార్యకర్త రాష్ట్రపతి భవనం సింహద్వారంవద్ద కూర్చుని ప్రదర్శన జరుపుతున్నాడు.

"దురాక్రమణదారుతో చర్చలు జరుగకూడదు" అన్న అట్టను ధరించి ఆయన ఒక చెట్టు కింద కూర్చున్నారు.

లోకంతీరు

"ఏంవండోయ్! ఇకనుంచి నేను హిందీలోనే మాట్లాడతాను."

ఇండియాకు 125 లక్షల కెనడా డాలర్ల ఋణం

పదహారు రవాణా విమానాల కొనుగోలుకు వీలుగా ఒప్పందంపై సంతకాలు

అట్టావా, మే 15—

ఇండియాకు నూటపాతిక లక్షల కెనెడియన్ డాలర్లు ఋణ సహాయం లభించడానికి దోహదమిచ్చే ఒప్పందంపై నేడిక్కడ రెండు ప్రభుత్వాల మధ్య సంతకాలు జరిగినవి. ఈ సొమ్ముతో పదహారు కారిబో రవాణా విమానాలను కెనడా నుంచి ఇండియా ఖరీదు చేస్తుంది.

కెనడాలోని డి హావిలాండ్ కంపెనినుంచి విమానాలను, వీటికి సంబంధించిన విడిభాగాలను ఇండియా కొనగలదు.

ఈ ఋణాన్ని ఆ యిదు సంవత్సరాలలోగా ఇండియా చెల్లించాలి.

పోతే, వడ్డీలో సగం ఇండియా చెల్లింపదానికి వీలుగా 20 లక్షల డాలర్లను కెనడా ప్రభుత్వం ఇండియాకు బహుమతిగా ఇస్తుంది.

ఈ విమానాలను వీ పాలో వుపయోగిస్తారు. ఇండియాకు వీటి రవాణా ఈ యేడాది చివరలో ప్రారంభమై, 1964 మధ్యలో పూర్తి అవుతుంది.

ఈ ఒప్పందంపై ఇండియా తరఫున ఆర్థిక రక్షణ సమన్వయమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి, కెనడా తరఫున విదేశాంగ మంత్రి శ్రీ పాల్ మార్టిన్ సంతకాలు చేశారు.

ఇక్కడవున్న రెండు రోజులలోను శ్రీ కృష్ణమాచారి కెనడా ప్రధాని పియర్సన్‌తోను, రక్షణమంత్రి పాల్ హెల్లర్, రక్షణోత్పత్తిశాఖ మంత్రి శ్రీ హార్నెస్ దూరి శోను చర్చలు జరిపారు.

అయన నేడు వాషింగ్టన్ వెళుతున్నాడు. ఆ పిమ్మట లండన్ వెళతాడు.

వైమానిక దళ రక్షణ ప్రతిపాదనకు ఇండియాకు కావలసిన సహాయం గురించి వాషింగ్టన్, లండన్‌లలో చర్చలు జరపగలమని శ్రీ కృష్ణమాచారి చెప్పారు.

శ్రీ కృష్ణమాచారి హర్షం

ఇండియా-కెనడా ఆర్థిక ఒప్పందంపట్ల శ్రీ కృష్ణమాచారి హర్షం ప్రకటించారు.

ఒప్పందంపై సంతకాలు జరిగిన పిదప విలేకరులతో మాట్లాడుతూ, సంభాషణలు ఫలించినందున, ఒప్పందంపై తాను సంతకం పెట్టడంజరిగిందని చెప్పారు. మోర్ సన్ పత్రిక వ్రాస్తున్నది.

ఈ ఒప్పందంవల్లగా ఇండియా ఖరీదు చేసే విమానాలు చిన్నరకానికి చెందినవనీ, ఇవి ఇండియా తూర్పు సరిహద్దులలో బాగా పనిచేయగలవని ఆయన చెప్పారు.

ఉత్తర సరిహద్దులలో భారీ విమానాలు అవసరం కాగలవని ఆయన చెప్పారు.

కెనడా మంత్రితో చర్చ

కెనడా రక్షణ మంత్రి పాల్ హెల్లర్‌తో శ్రీ కృష్ణమాచారి నిన్న ఉదయం రెండు గంటలసేపు చర్చలు జరిపారు.

వాషింగ్టన్‌లో జరగగల చర్చల సరళిని గురించి ఊహాలు

వాషింగ్టన్, మే 15—ఇండియా ఆర్థిక రక్షణ సమన్వయ మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి నేడు వాషింగ్టన్ వస్తున్నారు. ఇండియాకు అమెరికా సైనిక సహాయం గురించి ఆయన ఇక్కడ చర్చిస్తారు.

ఆయన కెనడా రాయల్ వైమానిక దళానికి చెందిన విమానంలో ఇక్కడికి వస్తారు.

కడచిన నెలలో ఆయన ఆస్ట్రేలియా సందర్శించారు.

శ్రీ కృష్ణమాచారి అమెరికా విదేశాంగ మంత్రి శ్రీ డీన్ రస్క్, ఉపమంత్రి శ్రీ అవెరెల్ హారిమన్, రక్షణ మంత్రి శ్రీ మెక్‌నమారాలను కలుసుకుంటారు.

ఆయన బహుశా ప్రెసిడెంట్ కెనెడీని కూడా కలుసుకోనవచ్చు.

"బాల్టిమోర్ సన్" కథనం

ఇండియాకు పాశ్చాత్య రాజ్యాల సైనిక సహాయం పెద్ద యెత్తున లభించగల అవకాశాలు లేవని వాషింగ్టన్‌లోని ఇండియా రాయబారి కార్యాలయం భావిస్తున్నట్టు "బాల్టిమోర్ సన్" పత్రిక వ్రాస్తున్నది.

వారితో మాట్లాడుతూ నేటి సాయంత్రం తిరిగి సమావేశం కానున్నా మనడానికిమించి తాను చెప్పగలిగింది లేదని అన్నారు.

కొత్త ప్రతిపాదన ఏదైనా పరిశీలనలో వున్నదా? అని ప్రశ్నించగా, కొత్త ప్రతిపాదనలు కూడా పరిశీలనలో కలవని చెప్పారు.

ఇద్దరు నాయకుల రహస్య సంభాషణ ఎంతసేపు సాగిందని ఒక విలేకరి ప్రశ్నించగా, తాను గడియారం వంక చూడలేదని శ్రీ స్వర్ణసింగ్ అన్నారు.

కాని, వారిద్దరు పదిహేను నిమిషాలసేపు సంభాషించుకున్నారని ఒక సలహాదారు చెప్పగా, "గొప్ప సంఘటనలు జరగడానికి ఈ వ్యవధి చాలు"నని శ్రీ భుట్టో అన్నాడు.

ఇండియా తరఫున కామన్వెల్త్ వ్యవహారాలశాఖ కార్యదర్శి శ్రీ వై. డి. గుండేవియా, పాకిస్తాన్‌లో హైకమిషనర్ శ్రీ పార్థసారథి సలహాదార్లుగా పాల్గొన్నారు.

పాకిస్తాన్ తరఫున విదేశాంగశాఖ డైరెక్టర్ జనరల్ శ్రీ ఎమ్. షాఫీ కర్ ఇండియాలో రాయబారి శ్రీ ఆగా హిలాలీ పాల్గొన్నారు.

పాకిస్తాన్ ప్రతినిధివర్గంలో మొదట ప్రకటించిన వట్టుకు కొందరు లేరు.

బ్రిగేడియర్ బిల్‌గ్రామి, పశ్చిమ పాకిస్తాన్ జల, విద్యుత్శక్తి అభివృద్ధి సంస్థ అధ్యక్షుడు శ్రీ ఘులాం ఇషాక్ ఖాలేదు.

హిందూమహాసభ సభ్యుని అసమ్మతి ప్రదర్శన

ఈ సంభాషణలకు వ్యతిరేకంగా ఒక హిందూమహాసభ కార్యకర్త రాష్ట్రపతి భవనం సింహద్వారంవద్ద కూర్చుని ప్రదర్శన జరుపుతున్నాడు.

"దురాక్రమణదారుతో చర్చలు జరుగకూడదు" అన్న అట్టను ధరించి ఆయన ఒక చెట్టు కింద కూర్చున్నారు.

రక్షణ సన్నాహానికి అధికోత్పత్తి ఎంతో అవసరం

కాశ్మీర్ సమస్యపై పియర్సన్ మధ్యవర్తిత్వం

పాకిస్తాన్ అంగీకరిస్తే ఇండియాకు సమ్మతమేనని టి. టి. కె. అన్నట్టు వార్త

అట్టావా, మే 15—కాశ్మీర్ వివాదంలో కెనడా ప్రధాని శ్రీ పియర్సన్ మధ్యవర్తిత్వానికి పాకిస్తాన్ సమ్మతిస్తే, ఇండియాకు అంగీకారమేనని ఆర్థిక రక్షణ సమన్వయ శాఖ మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి అన్నట్టు తెలుస్తున్నది.

"కాని, శ్రీ పియర్సన్‌కు తిరికలేకుండా వున్నది" అని శ్రీ కృష్ణమాచారి చిరునవ్వుతో అన్నారట.

కాశ్మీర్ సమస్యపై ఇండియా, పాకిస్తాన్ ఒప్పందానికి రావడానికి ఏ దేశం తన పలుకుబడిని వినియోగించినా ఇండియాకు సమ్మతమేనని ఆయన అన్నట్టు కెనెడియన్ ప్రెస్ న్యూస్ ఏజెన్సీ ప్రకటించింది.

మధ్యవర్తిత్వం ప్రతిపాదన వచ్చిందని, మధ్యవర్తిత్వం వహించడగు దేశంగా ఇండియా దృష్టిలో ఏదీ లేదని ఆయన అన్నారు.

ప్రధాని నెహ్రూ డెహ్రాడూన్ పయనం

డెహ్రాడూన్, మే 15 — ప్రధాని నెహ్రూ మే 17 వ తేదీన ఇక్కడికి వస్తారు. ఆయన డెహ్రాడూన్‌లో మూడు రోజులపాటు విశ్రాంతి తీసికొంటారు.

ప్రధాని నెహ్రూ ఇక్కడ వున్నప్పుడు సర్క్యూట్ హౌస్‌లో బస చేస్తారు.

సిరిమావోకు చౌ ఎన్-లైనుంచి మరొక లేఖ

కొలంబో, మే 15—

చైనా ప్రధాని చౌ ఎన్-లై సింహళం ప్రధాని శ్రీమతి సిరిమావోకు ఒక కొత్త సందేశాన్ని పంపినట్టు తెలుస్తున్నది.

ఈ సందేశాన్ని పెకింగ్‌లోని సింహళం రాయబారి శ్రీ ఏ. బి. పెరీరా కొలంబో తీసుకువచ్చారు. ఆయన విమానాశ్రయానికి వచ్చారు నేడు ప్రధాని సిరిమావోను కలుసుకొంటారు.

ఇటీవల అలీనదేశాల ఢిల్లీ, పెకింగ్‌లలో సందర్శన దృష్ట్యా ఇండియా, చైనా సరిహద్దు వివాదంలో వచ్చిన పరిణామాలను గురించి వీరు చర్చించగలరని తెలుస్తున్నది.

ఈ సందేశంలోని విషయాలు తెలియకపోయినప్పటికీ, మే 1 వ తేదీన ప్రధాని నెహ్రూ తనకు వ్రాసిన లేఖ అందిన తరువాత ఈ లేఖను చౌ-ఎన్-లై వ్రాసి వుంటారని భావించబడుతున్నది. శ్రీ పెరీరా సింహళంలో వారం రోజులపాటు వుండవచ్చునట. ఇండియా, చైనాలమధ్య చర్చలు జరుగడానికి వీలుగా ఆరు కొలంబో రాష్ట్రాలు తిరిగి చర్య తీసుకునే అవకాశాలను ఇక్కడ పరిశీలకులు కొట్టివేయడం లేదు.

జనాభా ప్రాతిపదికపై నదీజలాల పంపిణీ

మహారాష్ట్ర ప్రభుత్వ సూచనను కేంద్రమంత్రి అంగీకరించారట

ఆ పద్ధతిని అమలు జరిపితే ఆంధ్రప్రదేశ్ ప్రాజెక్టులకు తగిన నీరు లభించగలదట

కొంబాయి, మే 15—

కృష్ణా, గోదావరి నదీజలాలను జనాభా, సాగుకు అనువైన ప్రాంతం ప్రాతిపదికపై కేటాయించాలన్న సూత్రాన్ని కేంద్ర జల, విద్యుత్ మంత్రి అంగీకరించారని అయితే, దాని అమలులో కొన్ని చిక్కులను ఎదుర్కొనవలసి వస్తుందని నందేడ్ హిస్తున్నారని మహారాష్ట్ర ఇరిగేషన్ మంత్రి శ్రీ శంకరరావు చవాన్ నేడిక్కడ చెప్పారు.

నదీజలాల వివాదంపై ఇక్కడ జరిగిన అఖిలపక్ష సమావేశాన్ని ప్రారంభిస్తూ ఆయన పై విధంగా అన్నారు.

ఈ సమావేశంలో మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఎం. ఎస్. కన్నమ్వార్ ప్రసంగిస్తూ ఎట్టి అన్యాయం లేకుండా న్యాయాన్ని సాధించడమే ఈ సమావేశం లక్ష్యమని ఉద్ఘాటించారు.

ఈ అఖిలపక్ష సమావేశంలో రాష్ట్ర మంత్రులు, రాష్ట్ర శాసన సభ్యులు, రాజకీయ నాయకులు, ఆర్థికవేత్తలు, వ్యవసాయదారులు, ఇంజనీర్లు పాల్గొన్నారు.

(మిగతా 2 వ పేజీలో)

ఒక్క రాత్రిలో మీరు కనీ వినీ ఎరుగనటువంటి అద్భుత కార్యక్రమం!

తెలుగు చలనచిత్రరంగంలోని మేటి తారలందరూ మిమ్ములను ఆనందపరవశులను చేయడానికి వస్తున్నారు

16-5-1963 విజయవాడ (గాంధీ మునిసిపల్ హైస్కూలులో)
17-5-1963 హైదరాబాద్ (ఫతే మైదాన్‌లో)
18-5-1963 కర్నూలు (కాశిరెడ్డి వెంకటరెడ్డి స్త్రీల కళాశాలలో)

సాయంకాలము 7 గంటలకు ప్రారంభము

కార్యక్రమంలో ఈ క్రింది అంశాలు వున్నాయి :

పరిచయ వాక్యాలు : శ్రీ యన్. టి. రామారావు

'దేశంకోసం' [నాటిక]
రచన : శ్రీ పింగళి నాగేంద్రరావు
నటులు : శ్రీ అక్కినేని నాగేశ్వరరావు, కుమారి కృష్ణకుమారి, శ్రీమతి సూర్యకాంతం, శ్రీ ఎం. లింగమూర్తి, శ్రీ టి. వి. రమణారెడ్డి, శ్రీ మిక్కిలినేని, జయంతి

'అజ్ఞాతవీరులు' [నాటిక]
రచన : శ్రీ పాలగుమ్మి పద్మరాజు
నటులు : శ్రీ ఎన్. వి. రంగారావు, శ్రీమతి సావిత్రి, శ్రీమతి కన్నాంబ, శ్రీ కె. జగ్గయ్య

'రక్తతర్పణ' [నాటిక]
రచన : శ్రీ కె. జగ్గయ్య
నటులు : శ్రీ కె. జగ్గయ్య, కుమారి జమున, శ్రీ గుమ్మడి, శ్రీమతి లక్ష్మీరాజ్యం, శ్రీ పద్మనాభం

'దొంగాటకం' [నాటిక]
నటులు : శ్రీ రేలంగి, శ్రీమతి గిరిజ, శ్రీ పేకేటి

'దేశభక్తి' [నాటిక]
నటులు : శ్రీ కాంతారావు, శ్రీ రాజనాల, శ్రీ సత్యనారాయణ

నృత్యం : శ్రీమతి రాజసులోచన ● మ్యూజిక్ ప్రదర్శనం : శ్రీ టి. వి. రమణారెడ్డి
పాటలు : శ్రీ ఘంటసాల, శ్రీ కె. రఘురామయ్య

ఈ ప్రదర్శనల ద్వారా వచ్చిన మొత్తం జాతీయ రక్షణ నిధికి సమర్పించబడుతుంది

హైదరాబాద్‌లో ప్రదర్శనకు ప్రవేశ రుసుము : రు. 100, 25, 10, 5, 3.

టిక్కెట్లు లభించు చోటు : ఉత్సవ నిర్వహణ కార్యాలయం, ఫతేమైదాన్.
ఉత్సవం ఆర్గనైజర్లు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజారక్షణ సమితి.

1963 మే 1వ తేదీ తర్వాత టిక్కెట్లు వెలకు పదిరెట్లు విలువగల జాతీయరక్షణ పత్రాలను కొన్నవారికి టిక్కెట్లు ఉచితంగాలభించును.
తపాలా శాఖ వారు హైదరాబాద్ ఫతే మైదాన్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటరువద్ద రక్షణ పత్రాలను కొనుగోలు చేయవచ్చును.

టెలిఫోన్ నెం: 35468

1963 మే 16 గురువారం
శ్రీశోభకృతునామ సంవత్సర
వైశాఖ బహుళ సప్తమి
సప్తమి: ఉ॥ 7-29
రవిస్థ: తె॥ 4-03
వర్జ్యం: ఉ॥ 8-09 నుంచి 9-45 వరకు

1963 మే 17, శుక్రవారం
శ్రీశోభకృతునామ సంవత్సర
వైశాఖ బహుళ అష్టమి
అష్టమి: ఉ॥ 6-33
నవమి: తె॥ 4-55
శతభిషం: రా॥ 3-14
వర్జ్యం: సా॥ 11-00నుంచి 12-33వరకు

ఆంధ్రజ్యోతి
"తమసో మా జ్యోతిర్గమయ"

డాక్టర్ రఘువీర

కాన్పూర్ వద్ద కారు ప్రమాదానికి లోనై డాక్టర్ రఘువీర కన్నుమూసినట్లు వినడానికి ఎంతో చింతిస్తున్నాము. ఆయన ది ఆకస్మిక మరణమే కాదు! అకాల మరణం కూడా. ఆయన నిరుడు షష్టిపూర్తి చేసుకొన్నా, అరవై సంవత్సరాలు దాటిన వ్యక్తివలె కనబడేవారు కాదు. చూపులో చురుకు, మాటలో చురుకు, నడకలో చురుకు — వీటిని చూడగా ఆయన నూరేళ్ళు నిండేవరకు జీవించగలరన్న అభిప్రాయం కలిగేది. అట్టి డాక్టర్ రఘువీర నిన్న తలవని తలంపుగా నిర్యాణం చెందడం ఎంతైనా శోచనీయం.

జనసంఘం అధ్యక్షుడైన డాక్టర్ రఘువీర రాజకీయాలలో మనం ఏకీభవించలేక పోవచ్చు. అయినా, ఆయన చిత్తశుద్ధిని, ఆయన దేశభక్తిని శంకించడానికి వీలు లేదు. కాంగ్రెసు సిద్ధాంతాలలో, విధానాలలో నమ్మకం వున్నంత వరకు ఆయన కాంగ్రెసులో వున్నారు; వాటిలో నమ్మకం సడలగానే జనసంఘంలో ప్రవేశించారు. 1950 నుంచి 1962 వరకు కాంగ్రెసుపార్టీ సభ్యులుగా రాజ్యసభలో వుండగా ఆయన పార్టీ నిబంధనలకు పూర్తిగా కట్టుపడి వుండేవారు. మరి కొంతకాలంపాటు జీవించి వుంటే, జనసంఘం నియమావళినైనా ఆయన తు. చ. తప్పకుండా బహుశా పాటించివుండేవారు కాదు. పార్టీ గీసే గీతల లోపల నిలవలేనట్టిది ఆయన స్వతంత్ర ప్రవృత్తి.

డాక్టర్ రఘువీర రాజకీయాలను హర్షించలేనట్టే, ఆయన హిందీ భాషాభిమానాన్ని, ఆంగ్లేయ భాషా విద్వేషాన్ని మనం హర్షించలేక పోవచ్చు. అయినా, జాతీయ, విజాతీయ భాషలు పెక్కింటిలో ఆయన పాండిత్యాన్ని కాదనడానికి వీలులేదు. టిబెటన్, మంగోలియన్ భాషలు మొదలుకొని ఎన్నింటిలోనో ఆయన మహాపండితుడు. దేశదేశాలలో పర్యటించి, ప్రాచీన భారత సారస్వతానికి, కళలకు, సంస్కృతికి సంబంధించిన వేలాది గ్రంథాలను ఆయన సేకరించారు. వాటిని పరిశోధించి శతాధిక గ్రంథాలను రచించారు. నిఘంటువుల నిర్మాణంలో ఆయన ప్రత్యేకించి కృషి చేశారు.

విజాతీయ పదాలన్నింటిని వెలివేయ వలెనన్న పట్టుదలతో కృత్రిమమైన, కర్ణ కఠోరమైన కొన్ని పదాలను డాక్టర్ రఘువీర సృష్టించి వుండవచ్చు. "నెహ్రూ"కి "కుంగోటి"గా ఆయన నామకరణం చేశారనడం ఆయనను వెక్కిరించడం కోసమే చెప్పే మాట కాకపోవచ్చు. అప్పుడప్పుడు వెర్రి తలలు వేసినా, మొత్తంపై గౌరవించదగినట్టిదే ఆయన భాషా సేవ.

స్వదేశాభిమానం, స్వమతాభిమానం స్వభాషాభిమానం, మితిమీరితే కలగగల ప్రమాదాలకు డాక్టర్ రఘువీర జీవితం ఒక తార్కాణం. మన ప్రేమాభిమానాలు మన వివేకంపై ప్రాబల్యం వహించకుండా జాగ్రత్త పడని పక్షంలో మన వ్యక్తిత్వం కొన్ని వికారాలకు లోనై పోతుంది. "అతి సర్వత్ర వర్జయేత్" అనేది అన్ని కాలాలకు, అందరు మానవులకు వర్తించే ఉత్తమ సూత్రం. "అతి సర్వత్ర గర్హ్యతే" అనేది కూడా ఇట్టి గొప్ప సూత్రమే!

డాక్టర్ రఘువీర కుటుంబానికి, ఆయన పార్టీవారికి మా సానుతాపాన్ని తెలియజేస్తున్నాము.

కువైట్‌కు సమితి సభ్యత్వం

జనరల్ అసెంబ్లీ ప్రత్యేక సమావేశం నిర్ణయం

న్యూయార్క్, మే 15—కువైట్‌ను ఐక్యరాజ్య సమితిలో చేర్చుకొనాలని 14 రాజ్యాలు ప్రతిపాదించిన తీర్మానాన్ని జనరల్ అసెంబ్లీ ప్రత్యేక సమావేశం నిన్న ఆమోదించింది.

కువైట్ చేరడంతో సమితి సభ్యుల సంఖ్య 111కు పెరిగింది.

శాంతి పరిరక్షణకు సమితి చేస్తున్న కృషికి తమ వాటాదానాన్ని పెక్కు రాజ్యాలు చెల్లించనందువల్ల, ఆ విషయాన్ని చర్చించే నిమిత్తం ఈ ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు.

ఐక్యరాజ్య సమితి చరిత్రలో ఇట్టి ప్రత్యేక సమావేశాలు జరగడం ఇది నాలుగవ పర్యాయం.

సమితిలో కువైట్‌కు సభ్యత్వమివ్వాలని తీర్మానం కోస్టరికా, ఈక్వెడార్, గినీ, హంగరీ, ఇండియా, ఐర్లెండ్, జోర్డాన్, కైమీరియా, పాకిస్తాన్, సౌదీ అరేబియా, సిలోనియా, సోమాలియా, సూడాన్, యుగోస్లేవియాలు ప్రతిపాదించాయి.

సమితిలో కువైట్ ప్రముఖ పాత్ర నిర్వహించగలదని తాను భావిస్తున్నానని శ్రీ టి.ఎన్. చక్రవర్తి (ఇండియా) అన్నారు.

ఇండియాకు చైనా కొత్త నిరసన లేఖ

సరిహద్దులలో భారత సేనలు తమ భూభాగంలోకి చొచ్చుకొనివస్తున్నట్టు ఆరోపణ

హాంగ్‌కాంగ్, మే 15—

సరిహద్దులలో తిరిగి ఉద్రిక్తతను రెచ్చగొట్టాలన్న సంకల్పంతో భారత సైనికులు తమ భూభాగంలోకి చొచ్చుకొని వస్తున్నారని పేర్కొంటూ ఇండియాకు చైనా నిరసన తెలియజేసినట్టు సనచైనా వార్తా సంస్థ నిన్న ప్రకటించింది.

ఈ నిరసన లేఖను 11వ తేదీన పెకింగ్‌లోని భారత దౌత్య కార్యాలయానికి చైనా విదేశాంగశాఖ అందజేసింది.

1962 ఏప్రిల్ 20-26వ తేదీల మధ్య కాంగ్‌కా కనుమ సమీపంలో భారతీయ సైనికులు నాలుగుసార్లు తమ భూభాగంలోకి చొచ్చుకొని వచ్చినట్టు వార్తలు చేరాయని చైనా తన నిరసన లేఖలో తెలియజేసింది.

జంట నగరాలలో పంచదార కొరత

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్ మే 15. హైదరాబాద్, సికింద్రాబాద్ జంటనగరాలలో పంచదారను కొరతకు అనేక పరిస్థితులు కారణమని, ముఖ్యంగా పిన్పర్ మెంట్స్ మున్నగు తీపి మిఠాయిలను తయారు చేయడం తగ్గించడం కూడా ఇందుకు కారణమని తెలుస్తున్నది.

హైదరాబాద్ నగరానికి కేటాయించిన కోటాలో రోజుకు వంద బస్తాలు పంచదారను ఈ వ్యాపారస్థులకు మంజూరు చేశారని తెలుస్తున్నది. ఎవెన్స్ వాడకుండా ఈ వ్యాపారస్థులు తీపి మిఠాయిలను తయారు చేస్తున్నారని. ఈ మిఠాయిలను పెద్దఎత్తున రాష్ట్రంలోని ఇతర జిల్లాలకు, కొన్ని సందర్భాలలో రాష్ట్రేతర ప్రాంతాలకు రవాణా చేస్తున్నారని. ఈ విధంగా రవాణా చేసిన మిఠాయిని పంచదార క్రింద వాడడానికి పూర్తి అవకాశముందని తెలుస్తున్నది.

ఈ వస్తువులకు కేటాయించిన మొత్తం కోటాను పూర్తిగా వినియోగించుకొనడం చేయకపోవడం కూడా చెడ్డపేరు తెస్తున్నది.

"లావోస్ విభజనకు ఆమోదించబోము"

ప్రస్తుత సంక్షోభానికి అది పరిష్కారమార్గం కాదని ప్రధాని సౌవన్నఫామా స్పష్టీకరణ

జార్స్ మైదానంలో 'అభివృద్ధి నిరోధక శక్తుల' కవ్వింపుచర్యలు అరికట్టాలని సుఫానోవాంగ్ విజ్ఞప్తి

వియన్‌టియన్, మే 15—

లావోస్ విభజనకు తాము ఎన్నడూ ఆమోదించబోమని ప్రధాని సౌవన్న ఫామా నిన్న ఇక్కడ స్పష్టం చేశారు.

పత్రికా విలేకరులు ప్రశ్నలకు సమాధానమిస్తూ లావోస్ సమస్యల పరిష్కారానికి దేశాన్ని కమ్యూనిస్టు, కమ్యూనిస్టేతర ప్రాంతాలుగా విభజించడం పూర్తిగా ఆమోదయోగ్యం కాదని ఆయన అన్నారు.

లావోస్ ప్రజలు కోరిన పక్షంలో లావోస్ విభజన జరిగే అవకాశం కలదని థాయిలెండ్ ప్రధాని ఫీల్డ్ మార్షల్ సారిత్ థానారాట్ ఇటీవల చెప్పారు. అయితే కొరియా, వియత్నాంలలో ఏర్పడిన సమస్యలే ఇక్కడ కూడా ఉత్పన్నం కాగలవు కాబట్టి దాన్ని తాను వ్యతిరేకిస్తున్నానని ఆయన చెప్పారు.

లావోస్‌లో కమ్యూనిజం, ప్రజాస్వామ్యాల మధ్య సహజీవనం ఇప్పటికీ సాధ్యమేనని తాను విశ్వసిస్తున్నానని సౌవన్న ఫామా అన్నారు.

అంతర్జాతీయ పర్యవేక్షక సంఘం నిర్వహిస్తున్న పాత్రపై లావోస్‌లో అది ఉపయోగకరంగా పనిచేస్తున్నదని మీరు భావిస్తున్నారా అని ప్రశ్నించగా ప్రపంచమంతా చిత్తశుద్ధిలో వుంటే అంతర్జాతీయ పర్యవేక్షక సంఘం సులభంగా తన కర్తవ్యాన్ని నిర్వహించగలదని ఆయన అన్నారు. లావోస్‌లో పర్యవేక్షణకు అది అత్యంత ప్రధానమైన పాత్రను నిర్వహించవలసి వున్నదని ఆయన చెప్పారు

జార్స్ మైదానంలో అభివృద్ధి నిరోధక శక్తులు కవ్వింపు చర్యలు జరుపుతున్నవని, వాటిని అరికట్టాలని ఉపప్రధాని ప్రిన్స్ సుఫానోవాంగ్ నిన్న ప్రధాని సౌవన్నా ఫామాకు విజ్ఞప్తి చేశారు.

ఈ విషయంపై సుఫానోవాంగ్ మొన్న రాత్రి భాంగ్‌ఖేమంచి సౌవన్నా ఫామాకు ఒక లేఖ పంపారని రేడియో ప్రసారంవల్ల తెలియవచ్చింది

జార్స్ మైదానంలో గత సోమవారం నాడు కర్నల్ కుయాన్ శివిలాపై 'అభివృద్ధి నిరోధక శక్తులు' బాంబులు వేశాయని సుఫానోవాంగ్ ఆరోపించారు.

ఖాంగ్‌ఖే, జియంగ్‌కువాంగ్ ప్రాంతంపై అమెరికన్ జెట్ విమానాలు ఎగురుతున్నవని, అది లావోస్ స్వాతంత్ర్యం, తాటస్థ్యంపై జెనీవాలో జరిగిన ఒప్పందాన్ని ఉల్లంఘించడమేనని ఆయన అన్నారు.

లావోస్ సమస్య శాంతియుత పరిష్కారాన్ని నిరోధించాలన్న లక్ష్యంతో ఈ కవ్వింపు చర్యలు కొనసాగిస్తున్నారని పేర్కొంటూ వాటిని అరికట్ట వలసిందిగా సౌవన్నకు విజ్ఞప్తి చేశారు.

లావోస్ సంక్షోభ పరిష్కారానికి సౌవన్నతో సంప్రదింపులు జరపడం నియోలావో హక్సిట్ పార్టీకి ఇష్టం లేదని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు.

లువాంగ్ ప్రభాంగ్‌లో జరగనున్న మంత్రివర్గ సమావేశానికి హాజరు కావలసిందిగా సౌవన్న ఫామ పంపిన ఆహ్వానానికి సుఫానోవాంగ్ ఇప్పటివరకు సమాధానమివ్వలేదు.

లావోస్‌కు అమెరికా ఆయుధ సహాయం

కొనసాగుతున్నదని ప్రకటన

వాషింగ్టన్, మే 15—లావోషియన్ రాజకీయ ప్రభుత్వానికి అమెరికా ఇంకా ఆయుధ సహాయాన్ని చేస్తున్నదని విదేశాంగశాఖ ప్రతినిధి మొన్న ఇక్కడ తెలియజేశారు.

లావోషియన్ ప్రభుత్వం అత్యర్థనపై ఆయుధ సహాయాన్ని చేయడానికి 14 రాజ్యాల జెనీవా సభ ఒప్పందం రీత్యా అవకాశం వున్నదని, అందువల్ల రాజకీయ ప్రభుత్వం చేసిన ప్రత్యేక విజ్ఞప్తిని పురస్కరించుకొని అమెరికా కొన్ని పరికరాలను సప్లయి చేస్తున్నదని ఆయన వివరించారు.

వీటిలో కొన్ని జనరల్ కోగ్లే నాయకత్వానగల తటస్థ సేనలకు పెడుతున్నవని కూడా తాను భావిస్తున్నానని ఆయన అన్నారు.

ఆఫ్రికన్ రాజ్యాల విదేశాంగ మంత్రుల సమావేశానికి సన్నాహాలు

అడిస్ అబాబా, మే 15— ఆఫ్రికన్ రాజ్యాధినేతల శిఖరాగ్ర సభ అజెండా రూపొందించే నిమిత్తం నేడిక్కడ ప్రారంభం కానున్న విదేశాంగ మంత్రుల సమావేశానికి సన్నాహాలు జరుగుతున్నవి.

ఈ సమావేశం ఆఫ్రికన్ భవనంలో జరుగుతుంది. ఈ భవనంలో ఈ సభకు హాజరౌతున్న ఆఫ్రికన్ రాజ్యాధినేతల చిత్రాలను చిత్రించారు.

ఈ మహాసభలో 32 స్వతంత్రరాజ్యాల ప్రతినిధులున్నారు.

జకర్తాలోని భారత వైమానిక సిబ్బంది ఉపసంహరణ

అంటారా వార్తా సంస్థ ప్రకటన

జకర్తా, మే 15— ఇండోనీషియన్ వైమానికులకు శిక్షణ యిస్తున్న తన సిబ్బందిని భారతీయ వైమానికదళం వెనుకకు పిలిపించినదని జాతీయ ఆశ్రయిక పరిస్థితి సందర్భంలో మాతృదేశంలో వారికి ఉనికి అవసరమైన కారణంగా ఈ ఉపసంహరణ జరిగినదని చెప్పబడుతున్నదని అంటారా వార్తా సంస్థ తెలియజేసింది.

1955లో ఉభయ దేశాల మధ్య కుదిరిన ఒక సహకార ఒప్పందం రీత్యా భారతీయ వైమానిక దళం కొంత మంది వైమానికులను జకర్తాకు పంపింది.

సోషలిస్టు విప్లవం

హింసాయుత చర్యల ద్వారా సాధించలేమని ఫ్రెంచి కమ్యూనిస్టు నాయకుని ప్రకటన

పారిస్, మే 15—హింసాయుత చర్యల ద్వారా సోషలిస్టు విప్లవాన్ని గుర్తించలేమని అనడంవల్ల ప్రపంచంలో శాంతియుత సహజీవనం అవసరమని ఫ్రెంచి కమ్యూనిస్టు నాయకుడు మారిస్ థోరే విజ్ఞప్తి చేశారు.

ఫ్రెంచి కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీ సమావేశంలో థోరే ప్రసంగిస్తూ, కొన్ని పోరాట వర్గాలపై పెకింగ్ జరిపిన దాడులను గురించి తాను చెప్పేదేమీలేదని అన్నాడు.

సంత్ చవన్‌సింగ్‌పై విశ్వాస రాహిత్య తీర్మానం

ప్రతిపాదనకు తారాసింగ్ వర్గం ప్రయత్నం

అమృతసర్, మే 15— శిరోమణి గురుద్వారా పర్బంధక్ కమిటీ అధ్యక్షులు సంత్ చవన్ సింగ్‌పై అవిశ్వాసం ప్రకటిస్తూ నోటీసు జారీ చేయబడగలదని తారాసింగ్ ఆకాలీదళ్ కార్యదర్శి శ్రీ అజ్మీర్ సింగ్ చెప్పారు.

శ్రీ అజ్మీర్‌సింగ్ మొన్న యిక్కడ పిటిఐ విలేకరితో మాట్లాడుతూ, తారాసింగ్ ముఖ్య అనుచరులైన నలుగురు యీ విశ్వాసరాహిత్య ప్రకటన చేయగలరని తెలిపారు.

ఈ అవిశ్వాస తీర్మానానికై తారాసింగ్ వర్గం ఇంతవరకు శిరోమణి గురుద్వారా ప్రబంధక్ కమిటీకి చెందిన 20 మంది సభ్యులు సంతకాలు సేకరిస్తే సరిపోతుంది.

శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా

ఓహియో రాష్ట్రంలో పర్యటన

కొలంబస్, (ఓహియో) మే 15—రాజస్థాన్ ముఖ్యమంత్రి శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా, వ్యవసాయమంత్రి శ్రీ నాథూరామ్ మీర్ధా ఓహియో రాష్ట్రం యూనివర్సిటీని సందర్శించడానికి మొన్నరాత్రి ఇక్కడకు వచ్చారు.

వారు ఇక్కడున్న రెండురోజులలో వ్యవసాయ కళాశాలలోని సౌకర్యాలను పరిశీలిస్తారు.

రాజస్థాన్ మంత్రులిద్దరు ఇండియా మిత్రుల సంఘమూ ఏర్పాటుచేసిన కార్యక్రమం క్రింద అమెరికాలో పర్యటిస్తున్నారు

వ్యవసాయ కళాశాలాధిపతి డాక్టర్ రాయ్ కోట్మన్ పిలేకరులతో మాట్లాడుతూ కళాశాల రైతులకు ఎలా తోడ్పడుతున్నదో తెలిసికొనడం వల్ల రాజస్థాన్ మంత్రులు అనేక విషయాలు కనుగొనగలరని అన్నాడు.

విజయవాడలో ఉష్ణోగ్రత

విజయవాడ, మే 15—

విజయవాడలో నేటి గరిష్ఠ ఉష్ణోగ్రత 110 ఫారెన్‌హైట్ డిగ్రీలు ఉన్నది.

అంతర్జాతీయ వాణిజ్యాభివృద్ధికి అవరోధాలు

కామన్వెల్త్ మంత్రుల సభలో శ్రీ మనూభాయ్ షా వివరణ

లండన్, మే 15— అంతర్జాతీయ వాణిజ్యాభివృద్ధికి అవరోధంగా వున్న సుంకాలు మొదలైన వాటిని తగ్గించే విషయాన్ని గురించి పరిశీలించే నిమిత్తం త్వరలో జరుగనున్న అంతర్జాతీయ సంభాషణలవల్ల ఇండియా మంత్రి శ్రీ మనూభాయ్ షా నిన్న ఇక్కడ హర్షం వ్యక్తం చేశారు.

కామన్వెల్త్ వాణిజ్య మంత్రుల సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ సుంకాల విధింపు సందర్భంలో అభివృద్ధి చెందుతున్న దేశాల సరకులకు సడుపాయాలు చూపాలని చెప్పారు.

ఆయన తన ప్రసంగంలో ఇంకా ఇలా అన్నారు:

"ఆర్థిక, అభివృద్ధి సంబంధమైన కారణాల వల్ల, పారిశ్రామిక దేశాల నుంచి దిగుమతి అయ్యే సరకులపై సుంకాలను అభివృద్ధి చెందుతున్న దేశాలు తగ్గించలేవు.

"పారిశ్రామిక దేశాల మార్కెట్లలోకి అభివృద్ధి చెందుతున్న దేశాల సరకులు ప్రవేశించగలిగిన మేరకు వాటి కొనుగోలు శక్తి పెరుగుతుంది; వాటి ఎగుమతి శక్తి అధిక మౌతుంది; అప్పుడు పారిశ్రామిక దేశాలనుంచి వచ్చే సరకులను ఇవి పెద్ద యెత్తున జరీదు చేయగలవు. పారిశ్రామిక దేశాల మీనుంచి ఆశలు తగలిగినవనింతే."

బ్రిటిష్ మార్కెట్టులో కామన్‌వెల్త్ దేశాల సరకులకు గల ప్రాధాన్యాన్ని తగ్గించడంవల్ల ఆ దేశాలకు నష్టం వాటిల్లుతుందని ఆయన చెప్పారు.

సుంకాల తగ్గింపు అనే సదుపాయం అభివృద్ధి చెందుతున్న దేశాల ఎగుమతులకు, పారిశ్రామిక దేశాల ఎగుమతులకు వర్తించినప్పుడు, పారిశ్రామిక దేశాలే ఎక్కువగా ప్రయోజనం పొందగలవని. ఆ దేశాలు ఈ సదుపాయం ప్రయోజనం బాగా పొందగలిగిన స్థితిలో వుండడమే ఇందుకు కారణమని అయన చెప్పారు.

కామన్వెల్తు దేశాల సరకులకు బ్రిటన్‌లో ప్రాధాన్యాన్ని తగ్గించడంవల్ల వాటికి కలిగే నష్టాన్ని సమష్టి మార్కెట్ దేశాలలోను, అమెరికాలోని వాటి సరకులపై సుంకాలను తగ్గించడం ద్వారా భర్తీ చేయవచ్చునని ఆయన సూచించారు.

ముఖ్యంగా తేయాకు, కలప, జాపీవంటి వాటికి ఈ సౌకర్యం కల్పించవచ్చునని ఆయన చెప్పారు.

కామన్‌వెల్త్ వాణిజ్య సమస్యలు

లండన్ సమావేశంలో మంత్రుల నిర్ణయం

లండన్, మే 15—ఎగుమతులు, దిగుమతుల సుంకాల రేట్లు తగ్గింపు విషయమై కొనేటి ప్రతిపాదనలపై జరగనున్న చర్చలలో నిర్మాణాత్మకమైన పాత్రను నిర్వహించడానికి కామన్‌వెల్త్ ప్రభుత్వాలు నిశ్చయించాయి

ఈ విషయాన్ని నిన్న ఇక్కడ 16 కామన్‌వెల్త్ దేశాల వాణిజ్య మంత్రులు ఒక సంయుక్త ప్రకటనలోనూ తెలియజేశారు.

ఇక్కడ రెండు రోజులపాటు జరిగిన వాణిజ్య మంత్రుల సమావేశానంతరం ఈ సంయుక్త ప్రకటన విడుదల చేశారు.

జెనీవాలో గురువారం నాడు "గాట్" రాజ్యాల మంత్రులస్థాయి సమావేశం జరుగుతుంది.

కెనెడీ ప్రతిపాదనలపై జరగనున్న చర్చల కార్యక్రమాన్ని రూపొందించడం జెనీవా సభ లక్ష్యం.

ఆఫ్రో - ఆసియన్ రాజ్యాల ప్రతిపాదన

కామన్‌వెల్త్ వాణిజ్యమంత్రుల చర్చలలో పాల్గొన్న ఆఫ్రో - ఆసియన్ రాజ్యాల ప్రతినిధులు ఐక్యరాజ్య సమితి ఆధ్వర్యాన "గాట్"కు ప్రత్యామ్నాయ సంస్థను ఏర్పాటు చేయాలని కోరినట్టు తెలియవచ్చింది,

అభివృద్ధి చెందుతున్న రాజ్యాలకు రక్షణ కల్పించడానికి ఈ వారంలో జరగనున్న "గాట్" జెనీవా సమావేశంలో సత్వర చర్యలను తీసికొనని పక్షంలో ఆఫ్రో-ఆసియన్ రాజ్యాల సమితి సహాయాన్ని కోరగలదని భావిస్తున్నారు.

మద్రాసు ఆర్థిక మంత్రి శ్రీ ఎం. భక్తవత్సలం మే 14వ తేదీన ఎకెస్సెన్ శ్రీజ్యువల్ ముందు ఒక కేసులో సాక్ష్యమిస్తూ కిందటి సంవత్సరం జరిగిన జనరల్ ఎన్నికల ప్రచార కార్యక్రమాల నిర్వహణలో అవినీతి. అక్రమ పద్ధతులను అవలంబించారన్న ఆరోపణను ఖండించినట్టు మద్రాసు వార్త.

దినవాక్యం

మంచిర్యాలలో బస్సు ప్రయాణీకుల యిక్కట్లు

మంచిర్యాల పట్టణం ఆదిలాబాదు జిల్లాలో ముఖ్య వ్యాపార కేంద్రం. ఇటు చెన్నూరు అటు ఆసిఫాబాదు. కాగజ్‌నగర్, బెల్లంపల్లి విర్మల్, కరీం నగర్ పట్టణాలకు ముఖ్యమైన కూడలి స్థానం. ఇట్టి కూడలి స్థానానికి వేలకొలది ప్రయాణీకులు వస్తూపోతూ వుంటారు. వారికి కనీసం నిలువ నీడలేదు. అందు ప్రయాణీకుల సౌకర్యార్థమై వెంటనే బస్‌స్టాండ్ నిర్మించాలి. మారుమూల ప్రాంతాలలో రైల్వే సౌకర్యం గాని, బస్సుల సౌకర్యం గాని లేని ఆసిఫాబాదులో బస్సుడిపో వుండి కూడా నిష్ప్రయోజనం. అది అక్కడ వున్నను అత్యంతరంలేదు. అదేమంత పెద్ద డిపోకాదు.

ప్రస్తుతం బస్ డిపో నిర్మాణం మంచిర్యాలలో జరగడం ఎంతైనా అవసరం. దానికి తగిన స్థలం సిటీ మున్సిపల్ కమిటీ యివ్వడానికి సిద్ధంగా వున్నట్టు తెలుస్తున్నది మంచిర్యాల నుంచి ప్రస్తుతం విర్మల్, ఆసిఫాబాద్, కరీం నగరులకు బస్సులు నడుస్తున్నాయి. గోదావరిపై బ్రాసుపే తయారైన దాదాపు నాలుగు సంవత్సరాలైనది. ఇంతవరకు ఎన్నోసార్లు ఆర్. టి. సి వారితో మొరపెట్టుకున్నప్పటికి సరాసరి హైదరాబాద్ వరకు ఎక్స్‌ప్రెస్ వేయకపోవడం శోచనీయము.

ఈ విషయంలో చెన్నూరు తాలూకా పంచాయతీ సమితి, లక్సెట్‌పేట పంచాయతీ సమితి తీర్మానాలు చేసి పంపినా ఇంతవరకు ఆర్. టి సి. వారు ఎక్స్‌ప్రెస్ బస్సులు వేయుటకు శ్రద్ధ చూపకపోవడం విచారకరం ఇట్టి అవసరాన్ని గుర్తించి కనీసం యిప్పుడైనా రోడ్డు రవాణా సంస్థ అధికారులు త్వరలోనే బస్ స్టాండ్‌ను ఏర్పాటు చేసి, ఎక్స్‌ప్రెస్‌ను నడుపుతారని విశ్వసిస్తున్నాను.

ఒక పౌరుడు,
మంచిర్యాల.

"గుంటూరును మెయిన్ రైల్వే లైనుతో కలపాలి"

గుంటూరును కలకత్తా-మద్రాసు, ఢిల్లీ-మద్రాసు రైల్వే లైనుతో కలుపవలసి లోగడ అనేకసార్లు రైల్వే అధికారులను కోరివున్నాము. గుంటూరుకు వచ్చు గవర్నర్లకు మంత్రులకు యిచ్చు విన్నాన పత్రములలోనే ఈ విషయమును స్పష్టీకరించియున్నాము.

గుంటూరు విజయవాడవరకు వున్న మీటరుగేజిని బ్రాడ్‌గేజిగా మార్చి కలకత్తా మెయిలును, ఢిల్లీ ఎక్స్‌ప్రెస్‌ను గుంటూరు మీదుగ నడుపమని మహజర్లు పెట్టి వున్నాము.

మా ఆందోళనవల్లనో, వారి అవసరము వల్లనో గుంటూరు-విజయవాడ మధ్యనున్న మీటర్ గేజిని ఇప్పుడు బ్రాడ్‌గేజిగా మార్చి వున్నారు.

కాని, ఇప్పుడు తెలుస్తున్న వార్తలను బట్టి గుంటూరు-విజయవాడల మధ్య ప్రయాణీకుల బండ్లను నడుపరని, అది కేవలము గూడ్సు ట్రాఫిక్‌కే వినియోగింపబడునని తెలుస్తున్నది.

గుంటూరు ఒకటిన్నర లక్షల జనాభాగల గొప్ప పట్టణం. వివిధ కళాశాలలుగల విద్యాకేంద్రం, పొగాకు, మిర్చి, వేరుశనగ, ప్రత్తి, అపరాలు వందింటి విదేశాలతో వ్యాపారం చేయు పెద్ద వర్తక స్థానం. జిల్లాకు ముఖ్యపట్టణం.

ఇంత ప్రాముఖ్యంగల గుంటూరు పట్టణమును మెయిన్ రైల్వే లైనుతో కలపకుండుట విచారకరం. అందులను ప్రతివిషయంలోను చిన్నచూపు చూస్తున్నారు. అందులో ఆందోళన సల్పు ప్రవృత్తిలేకుండుటనే ఆంధ్రులు మద్రాసు నగరమును: బళ్ళారి బరంపురాలను పోగొట్టుకున్నారు. ఆంధ్రులలో శక్తి సామర్థ్యములు లేక కాదు.

కావున రైల్వే అధికారులు గుంటూరు ప్రాముఖ్యమును గుర్తించి, ఢిల్లీ-మద్రాసు ఎక్స్‌ప్రెస్, కలకత్తా - మద్రాసు మెయిలు బండ్లను గుంటూరు మీదుగా నడిపించుటకు కావలసిన ఉత్తర్వు చేయాలని ప్రార్థిస్తున్నాను.

పాలపర్తి రామమూర్తి,
కార్యదర్శి
ప్రయాణీకుల సంఘం, గుంటూరు.

విజయవాడ ఫిలిం జర్నలిస్టుల సంఘం

విజయవాడ, మే 15— విజయవాడ ఫిలిం జర్నలిస్టుల సంఘం సభ్యులు 12 వ తేదీన శ్రీ కళోదయా ఆర్ట్‌థియేటర్స్ భవనంలో శ్రీ అవంట జానకిరామయ్య అధ్యక్షతను సమావేశమై ఈ క్రింది కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు.

శ్రీయుతులు ఇంటూరి నారాయణరావు (అధ్యక్షులు), ఎన్. వి. కామేశ్వరరావు, జి. ఎస్. ఆర్. మూర్తి (ఉపాధ్యక్షులు) మల్లెల రాజగోపాల్, తిరివేంగళి అప్పారావు (కార్యదర్శులు). పి లక్ష్మీనారాయణ, జి. రామచంద్రరావు, ఎం. శివరావు, సి. టి, బాలాజీసింగ్ (సభ్యులు)

ప్రారంభంలో శ్రీ మల్లెల రాజగోపాల్ స్వాగతం చెప్పారు. శ్రీ తిరివేంగళి అప్పారావు వందన సమర్పణ చేశారు.

పంజాబ్ ఆహార శాఖ మంత్రి

ఈ మోహన్‌లాల్ మే 14 వ తేదీన మాట్లాడుతూ పంజాబ్‌లో ఈ సంవత్సరం గోధుమ పంట బాగానే వున్నదని చెప్పినట్టు యూనిటెడ్ వార్త.

నదీ జలాలు

[1 వ పేజీ తరువాయి]

కొన్ని సూత్రాల ప్రాతిపదికపై కృష్ణా, గోదావరి నదీ జలాలను రాష్ట్రాల మధ్య పంపిణీ చేయాలని మహారాష్ట్ర ప్రభుత్వం మొదటినుంచి కోరుతున్నదని ఇరిగేషన్ మంత్రి శ్రీ శంకరరావు చవాన్ చెప్పారు.

జనాభా, సాగుకు అనువైన ప్రాంతం ప్రాతిపదికపై జలాలను పంచాలన్న సూత్రాన్ని కేంద్ర జల, విద్యుత్‌శాఖ మంత్రి అంగీకరించారని, అయితే దాని అమలులో కొన్ని చిక్కులు ఉత్పన్నం కావచ్చునని ఆయన అన్నారని శ్రీ చవాన్ చెప్పారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు:

"ఆ సూత్రాల అమలులో ఎట్టి చిక్కులకు ఎదుర్కొనవలసి వస్తుందో నాకు అర్థం కావడం లేదు జనాభా ప్రాతిపదికపై నదీ జలాలను విభజిస్తే ఆంధ్రప్రదేశ్‌లో కొన్ని ప్రాజెక్టులపై ఖర్చు చేసిన సొమ్ము నిష్ప్రయోజనం కాగలదని కేంద్రమంత్రి నందే హామీనిస్తున్నట్టు కానవస్తున్నది. కేంద్రానికి ఎట్టి అనుమానాలు వున్నా వాటిని తొలగించడానికి మేము సిద్ధంగా వున్నాము.

"జనాభా ప్రాతిపదికపై కృష్ణా నదీ జలాలను కేటాయించిన పక్షంలో తమకు కేటాయించిన నీటిని పూర్తిగా వినియోగించుకొనడానికి తగిన భూమి ఎగువ రాష్ట్రాలలో లభ్యం కాగలదు. అంతేకాకుండా ఆంధ్ర ప్రాంతంలో ప్రస్తుతం వున్న ప్రాజెక్టుల నాగార్జున సాగర్ ప్రాజెక్టుతో సహా—అవసరాలను తీర్చగలదు. గోదావరి నీటిని కృష్ణలోకి మళ్ళించకోవడం ద్వారా ఆంధ్ర జిల్లాలు గణనీయమైన నష్టాలు పొందవచ్చు, ఆంధ్ర జిల్లాలలో ఎక్కువ భూమిని సాగు చేయడానికి అవకాశాలు వున్నాయి. అంతేకాదు ఎక్కువ నీరు అవసరమైన వరి సాగుకు కూడా ఆంధ్రప్రదేశ్‌కు అవకాశం వుంది."

బ్రిటన్‌లో లేబర్ పార్టీ అధికారంలోనికివస్తే...

ఇండియాకు సహాయాన్ని యథాప్రకారం కొనసాగించగలదని శ్రీ జాన్‌స్ట్రాచీ హామీ

న్యూఢిల్లీ, మే 15—

బ్రిటన్‌లో లేబర్‌పార్టీ అధికారంలోనికి వస్తే ఇతర బ్రిటిష్ ప్రభుత్వాలవలెనే సముచితంగా వ్యవహరించగలదని, చైనా ఇండియాపై తిరిగి దాడి జరిపితే ఢిల్లీకి సహాయం చేయగలదని బ్రిటిష్ లేబర్ పార్టీ నాయకుడు శ్రీ జాన్ స్ట్రాచీ నిన్న ఇక్కడ ప్రకటించారు.

చైనా తిరిగి దురాక్రమణ జరిపినట్లయితే బ్రిటన్ ఇండియా పక్షం వహించడంతోపాటు, కామన్‌వెల్త్‌కు చెందిన ఇతర ప్రాంతాల పట్ల రాజకీయంగా, సైనికంగా తనకు కొన్ని బాధ్యతలు కలవని ఇండియా గుర్తిస్తుందని అయన అన్నారు.

ఈ సందర్భంలో మలేసియా సమాఖ్య స్థాపనకు జరిగే సంఘర్షణను గురించి ఆయన ప్రస్తావిస్తూ, మలేసియా సమ

సాహితీరంగం

శ్రీనాథ కవితా ప్రతిభ

కాశీ ఖండ, భీమ ఖండాలలో వ్యాస నిష్ఠాసనం

వేదవ్యాసుడు శ్రుతులు నాల్గేర్పరచినట్టి సూక్ష్మ బుద్ధి బ్రహ్మసంపేదు. అది పురాణకర్త భారతాద్యాపనేహిత ప్రదమునుకని బిన్నవాడు, అతడుకాశీలో శిష్యవర్గంతో వసియింప, నమ్ముని స్థైర్యంబు పరీక్షింపదలచి విశ్వేశ్వర శ్రీ మహాదేవుడు విశాలాక్షితో—

"బాదరాయణు చిత్తమేపాటి యదియొ
యరయుదమ గాని యతడు భిక్షటనమున
కేగు దెంచిన యిప్పు డిటి-ట భిక్ష
గడుగ కుండంగ జేయంగవలయు నీవు"

అని ఆదేశిస్తాడు. వ్యాసునికి తిండికరవవడం అతడు వినిగి కాశీ శపింపబోవడం జరిగింది. దాని కలిగి శివుడు వ్యాసుని కాశీ నుంచి వెడలగొట్టడం ఇక్కడ కథవిధానం. ఇది స్వయంగా శివుడు తలపెట్టి చేసినదే అంటే శివుడు చేయదలచిన పరీక్షకు వ్యాసుడు విలబడలేక పోయాడన్నమాట. అందుచేత కాశీ నివాసానికి వ్యాసుడు తగధని శివుడు నిర్ణయించాడు.

"అఖిలాంతర్యామిని యైన విశాలాక్షి కాశీకా నగర గృహజీ గృహస్థుల యంత రంగగుణుల నధివసించి భిక్షిప్రదాన ప్రతిష్ఠం తన కారణంబై" యున్నదట. దాంతో తనకు పట్టణమున,

"ఒట్టుపెట్టిన యట్లనే యుగ్మలియును
దిలిని యొకవ్రడెడన్నంబు పెట్టదయ్యో"
"వదుకుచున్నారమనె నొక్క వసణనేత్ర
తిరిగి రమ్మనె నొక్కలేదేగెదోడి
దేవకార్యంబు నేడునేడ దెలువయోర్తు
ద్వారకవాటంబు దెరవదు వనిత యొకతె"

ఇదీ పరిస్థితి: అందుకు వ్యాసమహర్షి చిత్తం బాధపడింది.

శిష్యులతో :—

అబ్బనే వేడు మీకు మధ్యాహ్న భిక్ష
బ్రహ్మపురివాడ! గాశికా పట్టణమున:
అబ్బదో నాకబోలె మహర్షులారా!
వాడ వాడల నీ పెద్ద వల్ల కాదు"

అంటాడు. ఈ చివరిమాట కోపం వచ్చి నవుడే అనే పరమ దోరణిలో అందు అయినా ఇది యదార్థం కద నివాసం కదా కాశీ! అందుకు

"మీకు భిక్షన్నములు లేమి నాకు దెలిసె
శేల వంటల గొయ్యట చెప్పగావ"

అని సామెత ఆధారంగా శిష్యుల ముఖాలు చూచి మహర్షి కవిపెట్టి పలికిన మాటలు సహజంగా ఉన్నాయి. ఇది మొదటి రోజు పరిస్థితి. మరునాడు మధ్యాహ్నం కూడా ఏ మర్యకంటియా వంటకంబు పెట్టకున్న గటకటం బది భిక్షిపాత్రంబు నిట్టనదు నీధిం బగులవైచి కోపా వేశంబున—

ధన విద్యా మోక్ష లక్ష్మీ మదంబులు
ముసిరి కాశీలో బ్రాహ్మణులు నన్నిట్లు భంగ
పరచారని
ధనము లేకుండెదరు మూడు తరములందు
మూడు తరముల బెరుగాక మోక్ష లక్ష్మీ
విద్యయును మూడు తరముల వెలయవలయు
ఇందజనులకు గాశికా పట్టణమున"

అని తనలో శపియింప దలచు సమయంలోనే పార్వతి ప్రకృత స్త్రీ వేషంలో కనపడ్డది. ఇంతకూ శపింపలేదు. అంటే పార్వతి కాశిని శపింపవలేదన్నమాట.

వరనిన వెంట్రుకలతో తిలతండు లాన్వయ
శ్రీగంపేజతో
మానిని హస్తమాది యొక మంజుల
భాషిణి వచ్చె పిరికిన"

వేద పురాణశాస్త్ర పదవీ నదవీయనీయైన
పెద్ద ము
త్తైదువు కాశికా నగర హాటక పీఠ శిఖారి
రూప య
య్యాదిమశక్తి సంయమివరా! యిటు
రమ్మని హస్తపం
క్షాదర లీల రత్న కటకాభరణంబులు
ఘల్లు ఘల్లనిన్"

"భక్షింపగా భిక్షము లేదంత మాత్రాన అంగలార్చెదవుమేరే! లెస్స! కాంతుండవే! కాశా హారుల శిలోచ్ఛ్రయక్రమములు బన్న తాపసులు నీ కన్న మహీనులా?" అని అమె మందలింపు

"ఓ ముసీశ్వర! వినవయ్య యున్న
యూరు
కన్నతల్లియు నొక్క రూపన్న రీతి?"

అని అడుగుతుంది. తనభర్త అతిథి రాక కెదురు చూస్తున్నాడని స్నానముచేసి ముందు రమ్మని, తుడిచి కూర్చున్న మీదట నీతో కొన్ని మాటలాడవలసినవి ఉన్నాయనీ చెపుతుంది.

శిష్యులుకూడా గిలరని వారిని తీసికొని రానా? అని వ్యాసు డడుగుతాడు.

"దిన్నటికిట్టి మేము నిరి నీగియు
నుంటిమి నీ బ్రదాసిముల"
"వా రెల్లెటు బోవ వ్యాసుని నిచుక
మీనియు దాల్మిలేక మే
నెట్టు భుజించువాడ దిరిగేడిక
యొక్కడ బ్రీగృహంబున"

"పిడుగనాళ్ళు నిర్గుణులు
శిష్యులును నేను నిట్టుపాసినంబు వడితిమి"

"భిక్ష పాత్రంబులు గేలబూని అతికిరోర
క్షుధాగ్ని తాపంబునకు దొడగు తవ వ
సమయ ప్రచండ కిరణ కాండ ప్రకాండం
బులు నెత్తి ఘటింపవ లేను నడువుండు
పొండు, కూడదు అను విషేధ వాక్యంబులు
చెవులు విందికొన వి ప్రవాటంబులం
బ్రతి గేహంబును బరిభ్రమించి, విసిగి,
విసిమలి, వేసరి, యలసి, యారటబొంది,
సొలసి, జూ కించి, తూలి, దూవటిలి
యల్లింబున గ్రోధంబు నింపవ" అనే
వచనంలో మనకి "అయ్యో పాపం" అని
పించేలాగ ఇక్కడ రచన సాగింది తన
కోపము దానికి శిష్యులు భీతి పొందుట,
చెప్పుకూ "ఏమియని చెప్పుదును లోపా
ముద్రా ప్రాణనాథ!" అంటాడు వ్యాసుడు
తన కథా గమనం కాశీఖండంలో కంటె
ఇక్కడ దృశ్య సదృశమైంది

"ప్రజ్ఞా విభవంబేమోయయి చెడిపోవగ
నా మది నెప్పుండులేని నైచ్యము వాడమెన్"
అన్న వ్యాసుని వాక్యాలలో క్రోధం తగదని
అతడే యెరిగియున్నాడని మనకు తెలు
స్తుంది. అతని కెందుకు తెలియదనలా?
కాని ఒక మహానుభావుతో చెప్పేటప్పుడు
అత డేమనుకొని పోతాడో (పైగా అతని
భార్యకూడా దగ్గరుండప్పుడు) అనే భీతి,
అతనిచేత కూడా మళ్ళీ "ఇదేం పని?" అని
అనిపించుకోకుండా ఉండేందుకు వీలయిన
రీతి. తెలిసిన మహాకవి యెట్లా మాట్లాడ
కాడో అట్లా, మన సత్యం గ్రహించి
వల్కించిన శ్రీనాథుడికి మనం ధన్యవాదం
అర్పించవలసిన చోటు ఇదొకటి—

ఏడు రోజులు తిండిలేని మీదట కోపం
వచ్చినట్టుండడం ఇక్కడి కథలో విశేషం
"కూడు లేకుండు కారణమున గళిపై వలిగి
శపియింపగా బూని, అందుకొంటి ధృతక
మండలు భాగీరథీ జలంబు" అంటాడు.

"కోపము సంహరింపు మునికుంజర
యచు బలాట దేశ సం
స్థాపితపాణి పద్మయుగ సంపుటితాంజలి
బంధువై మహా
భావన శిష్య బృందములు ధర్మపదంబును
దెల్పి చెప్పగా
భావజలంబు పూనితి, ప్రశాంతి విహీనత
నేమి చెప్పుదున్"

ఈ పద్యం అక్షరాక్షరం రమ్యంగా ఉంది అసలు దీని యెత్తుగడే కాళిదాసుని స్మరింప జేస్తోంది "క్రోధం ప్రభో సంహర సంహరేతి" అనే మాట లక్కడ మన్మథ దహనోద్యుక్తుడైన శివుని తో దేవతలే అన్నారు. ఇక్కడ మళ్ళీ అంతటివాడైన భావనులు వ్యాసునితో అన్నారు. అక్కడ పలికించినది మహాకవి కాళిదాసు. ఇక్కడ మళ్ళీ ఈ మాటల కీర్తటి గౌరవం తెచ్చింది శ్రీ నాథుడు.

అక్కడ దేవతల మాటలుకూడా వినే స్థితి, వ్యవధానం ఆ పరమ శివునికి లేవు ఆయన మన్మథ దహనం చేయనే చేశాడు ఇక్కడ వ్యాసుడు నెగ్గలేదు." "భావజల మందుకో గేలుపాగదయ్యె" గదా! దానికి పైనున్న శివ ప్రభావం కారణం కోపం తక్కువదేం కాదని ఈ మాట చెపుతున్నది అది పరావరోవపాసాయన ప్రభూత రోషావేశం ఇంతకీ ఆయన కోర్కె తీర్చి పరమ శివుడు భోజనం పెట్టాడు కాబట్టి నిజానికా కోపవలం సవ్యంగా విరపాయంగా సిద్ధించింది.

"మాభూత్రై పూరుషీ విద్యా మాభూత్
త్రైపూరుషం ధనం।
మాభూత్ త్రైపూరుషీ భక్తిః, కార్యాం
కవసతాం సదా॥"

అన్నది అతడు శపిద్దా మనుకొన్న మాట. దీనికి తెలుగు కాశీఖండంలో ఉంది. ఇక్కడ యథాతథంగా శాపం అనుకరణ వాక్యంగా మాత్రమే ఉండి హుందాతనం పెంపొందించు కొంది

"అని శపింపగ బూను నయ్యవనరమున
నేమి చెప్పుదునో సంయమీంద్రవర్య!"

అంటాడు మాటిమాటికీ వ్యాసుడేమి చెప్పుదు వనడం ఎంత సహజం?

కాశీఖండంలో పద్యాలలో వర్ణితయైన దేవి కొంచెమించుమించుగా ఆలాగేయిక్కడ పద్యంలో చెప్పబడింది అమె విశ్వనాథ ముద్దాంతమని వ్యాసుడికక్కడా అక్కడా కూడా అనిపించింది. "వేద పురాణ శాస్త్ర పదవీ నదవీగుని" అక్కడ ఇక్కడ "వేదాంత పదోమహోపనిషద్మయి" అనే ఎవరో తెలియకపోయినా జోహారు పెడెనట 'హృదయంబు నేడదు నెదురు ప్రభావంబు నేస్పరింప" అని అర్థాంతరన్యాసము

"భిక్ష లేదని యింత కోపింతురయ్య
కాశికాపురి తత్తము మీర కాపనేయు!"

అని మందలింపు. "కాని నేయి" అనే పదాలో రసధ్వనే ప్రారంభమైంది వ్యాసుని మీద ఏవగింపు మిళితమై తెలియజేసి శివుని ఎన్నాగమని అనే మొదటే అతనితో చెప్పేస్తుంది.

"ఏడు దినంబులన్నమున కెత్తెము పుట్టిన
యంత మాత్రలో నేడుమరున్న వాడవు
మునీశ్వరా," అని ఆ కాంతపలుకు.

"బుక్షితిశ కిప్పుడేతి పావిమను
దేవల నితి తల్లిం చి చూడగన్" అతని కోపం తగినదే అని ఆమె యెత్తిపొడుపు

"తల్లీ పెల్లాకొన్నతనాన నేనొకదినే
భిక్షకుకన్ వత్తునో ఎల్లన్ శిష్యుల గొంచు
వత్తునొ?" అని ముని ప్రశ్న

ఇక్కడ "ఎల్లన్ శిష్యుల" వన్నారు శ్రీనాథుని ప్రౌఢ ప్రయోగం.

ప్రసిద్ధం

"నాకు అందరవియను ప్రజాముఖుగా వె
నాయదియె ప్రాణమని వత్తునా భుజింప?"

అంటే అందర్నీ రమ్మంటుంది ఉపస్పర్శ (స్నాన) మాచరించి అందరూ విచ్చి సున్నము విగిదించినట్టి బోవడగులపై కూర్చుంటారు చక్కని యరటాకులు, లేతవి తగిన వెడల్పు పొడవూ ఉన్నవి వేగాడు ఆకలి గొన్నవారి మనస్సెంత ఆరాటపడ తుందో వెల్లడించి తన భోజన ప్రియత్వాన్ని కవి ప్రదర్శించాడు. "ఇందడగూడి శాంతి పరిఖిలుపుడు మజ్జన మాచరింపు దర్దేంద కళాకిరీటునకు" అని అమె సెలవిచ్చింది శాంతిపారం తప్పదుగా! పద్ప్రదాయజ్ఞుడైన శ్రీనాథుడందులోనూ ఇటువంటి కోట ఆ మాటెందుకు పదిని పెడతాడు? భోజనం వడ్డింపబోతున్నా వందినట్లుగాని. పొగవు వాసనగాని, భాండ పమ్మర్దిగాని, ఏమీ కానరాదు, ఈ వేళ కూడా తిండిలేదేమో భగవంతుడా అనుకొన్నారట ఆ విధ దల్లని దృష్టి నిర్మలినత్వమూ. చూస్తే "కిల్ల యొకింతమేని బొడ గానగగాదట "అరటాకు జాడినన్ ధుల్లనె గుందె యోగి రమ్ము శాకములున్ బొడ గానరాదమికిన్"

"పాత్ర సంబద్ధి కాజ్యంబు పస్తరించి యూరకుండి యిదిమేమి యొక్కొ వీరు కానరావిప్పు శాక పాకములు నెదురు! మనకు కిజమయ్యె నల చందమామ ఘటిక" ఈ చందమామ ఘటిక యనే పలుకు బట్టిలో సారస్యం ఆ సంప్రదాయం తెలియక (ఇది ఎక్కడ ఎలా వాడతారో తెలియక) నేను గ్రహించలేక పోతున్నాను. సంప్రదాయజ్ఞులైన పెద్దలకు ఇది వివరించం దని నావిజ్ఞప్తి. అపోసానంబులు వడ్డించిరట ఆపోశనం శ్రీనాథుని చేతిలో వడి యిలా అయింది. ఇది వికృతి. తిండి లేదేమో అను కొనేవారికా అపోశనం అపోసానంలాగే కవి పిస్తుందిగా! అందుచేత ఈ వికృతి అద్భు తంగా ఉంది అప్పటి కప్పుడు అరటాకు లలో అవతరించిన షడ్రసోపేత సామగ్రి ఉని మత్పదార్థతయములు ఆశ్చర్యకరమై అమె కిజంగా అన్నపూర్ణ అనుకొన్నాడు వారు. అరవాయి గొనక మెనవిరచు.

"ఎవ్వ దేవదార్థ మెలిని జింతింగు నవని కా పదార్థమంబ గలిగి అరటియాకు మీద పదకారమైయుండు నిట్టి మహిమ చూడ మెన్న లేని" నిజమే మరి! మాయాబజారు లాంటి సినిమాలో చూడవలసిందే గాని ఇతరత్రా ఎలా సంభవమవుతుంది?

"కరచ్ఛాంద పిండ్రాకా ధివక దధి పమ్మర్ద మ్మద భోజనోత్సవం" పారిజాతకీ సంతోష కారణమైంది కాశీకాను ఎవరికో ప్రసి ద్ధుచ్చిన్న శ్లోకపాదంగా పెడుగు శ్రీనాథు డిక్కడికి తెచ్చాడు. సుసంస్కృత సాహితీ విపిణివీధిలో లభించే సొగసైన శబ్ద వస్తువులు శ్రీనాథుడు సంపాదించి తెచ్చు గాని దాచి ఉంచుకొని యెత్తకక్కగా తన కావ్యాలలో ఉపయోగించుకొన్నాడో అని చూచినప్పుడు హృదయం ఉప్లోదవడుతుంది పార్వతి పరమేశ్వరులు ప్రత్యక్షమైనరీతి ఇక్కడ రమ్యాతిరమ్యం. గౌరిని చూచి నప్పుడు కారుణ్యమూ శివుని చూచినప్పుడు కోదమూ కలిపింది సంతోషసంతోషములు కలిగాయట వారికి.

"కాశి శివునకు శుద్ధాంతకాంతగాన
దానిపైవల్లి కోపపాత్రంబనైతి
గాశిగొంకి పవతియాగాన నేను
దానిపై నల్గి ప్రేమపాత్రంబనైతి" అని

కవిరీతిలో సొగసుగా వ్యాసుడన్నవి గమ నింపదగిన మాటలు. ఇక్కడ శివుడే వ్యాసుని దిక్కరించి పల్కిన మాట లెక్కువ.

అతని సంబోధనలు.—దురాత్మ! నీవారి మస్తిష్కపదాన! యోజనగంధి పుత్రపుత్ర! దేవర న్యాయ దుర్భావన పరతంత్ర! బహు పంపితావృత్త పారవశన! భారత గ్రంథగుంభన పండితమ్మన్య!

"నీవా మదీయ ధర్మ పత్నికి నశేష
కైవల్య కల్యాణ ఘటన పశమునకు
కాశికాపురికి నిష్కారణంబ
కాప మిచ్చెదవని యనాచార పరణి
నడుగు పెట్టినవాడ వహంకరించి
పొమ్ము నిర్భాగ్య! మా యూరి పొలము వీడి
ఎవటికేనన్ శిష్యులను నీవు పీడింపబ"

అని చెవుల కొనరని నుడుగులు శివుడు పలికితే పార్వతి బియదలచి "భీమ నాయకుం డరగొరలేని వేల్పు, నిలిలాత్యుదయలబులు నీకు నయ్యెడున్" అని దక్ష వాటికి పంపగా వచ్చానని చెబుతాడు

ఇంతకూ "కాశి మనబోంట్ల కెల్లనుగాని బ్రతుకు" అంటాడు మజీ కాశీ విరహ దుఃఖం అ ఉభయులకూ మొత్తం మీద సమానమే శ్రీనాథుని చేతిలో ఆ మహర్షుల ప్రతిభ మరీ భాసించింది. ఈ గ్రంథాలలో ఈ కథ మళ్ళీ మళ్ళీ కదవాలనిపిస్తుంది.

ఉరుదూ కవి శేఖరుడు

మీర్జా గాలిబ్

"ఎంత తీయని పెదవులె ఇంతి నీవి
తిట్టుచున్నప్పుడుంగూడ తీపి కురియు"—

వంటి మధుర గీతాలను అందించిన కవిగా మీర్జా గాలిబ్ ఎంతటి ప్రముఖుడో, వచన రచనలలోకూడా అంతటి ప్రముఖుడు. ఈయన పూర్తిపేరు మీర్జా అసదుల్లాఖాన్ గాలిబ్ అయినా — గాలిబ్‌గా ప్రసిద్ధు డయాడు. గాలిబ్ గీతాలలో ఉండే భావాలు బాలా లోతైనవిగా, మధురంగా ఉంటాయి. ఇక ఈయన వ్రాసే వచనం—స్వల్పమైన

"సోమనాథ్"

సెలయేటి జలప్రవాహం వలె సాగిపోతుంది. గాలిబ్ కవి వచన శైలిలో లయాన్వితమైన మాటలు అప్రయత్నంగా వాటంతట అవి ముందుకు వచ్చి వాలతూంటాయి. అతని శైలిని అనుకరించాలంటే అంత తేలికైన విషయం కాదు

గాలిబ్ కవికి పూర్వం ఉరుదూ సాహితీ రంగంలో, పద్యాలు వ్రాయడం అనేది మాత్రమే ముఖ్యమైనదిగా ఉండేది వచన రచనలు అనేవి బాలా కొద్ది సంఖ్యలో ఉండేవి అవికూడా అరిబిక్, పర్షియన్ పదాలతోటి నిండివుండేవి. కాని, గాలిబ్ కవి మొట్ట "ఘజల్స్"ని పర్షియన్ భాషలో వ్రాసి, ఆ తర్వాత నే ఉరుదులో వ్రాశాడు. ఆ రోజులలో "ఘజల్స్" అనే కవితా రచనప్రక్రియ అంతటి ప్రాముఖ్యాన్ని కలిగివుండేది. కనీసం ఒకటి, రెండు "ఘజల్స్" అయినా వ్రాయనివారు ఉండేవారు కాదు అలా వ్రాయనివారు కవి అని అనిపించుకోలేక పోయేవారట! అంటే, వాటికి నాడు అంతటి ఆకర్షణ ఉండేదన్నమాట

బాలా సంక్లిష్టమైన "ఘజల్" ఛందో రీతిలో గాలిబ్ తన తీవ్రమైన భావాన్ని యిమ్ము ర్చలేకపోయాడు. అందుచేతనే, గాలిబ్ అటు గీతాలు వ్రాశాడు. ఇటు వచన రచనలు వేశాడు. ఉరదూ సారస్వతరంగంలో సహజమైన గద్య రచనా శైలిని ప్రవేశపెట్టిన వాడు గాలిబ్‌కవి! అందుకే గాలిబ్‌కవి ఉరుదూ సారస్వత ప్రపంచంలో ఒక శక పురుషుడయ్యాడు.

• • •

గాలిబ్ వ్రాసిన ఉత్తరాలలో ఆయన సాహితీ కృషిని చూడగలం. అలా ఆయన తన మిత్రులకు, అభిమానులకు వ్రాసిన ఉత్తరాలన్నీ "ఉరుదు-ఇ-మౌల్లా" అనే పేరుతో ప్రకటితమైనాయి ఆ మిత్రులలో బాలామంది హిందువులు కూడా ఉండేవారు అలాటి వారిలో శ్రీ హరిగోపాల్ తప్తా ఒకడు. వీరి ఇద్దరిమధ్య నిరంతరం ఉత్తర ప్రత్యుత్తరాలు జరుగుతుండేవి అంతేకాదు, ఒకరి సమస్య లొకరు ఆ ఉత్తరాలలో దీర్ఘంగా చర్చించుకుంటూ— ఉత్తరాలు వ్రాసుకునేవాళ్ళు అందుకే గాలిబ్ అలా తన మిత్రులు, అభిమానులు వ్రాసే ఉత్తరాల వలన తనకు కలిగే ఆనందాన్ని గుఱించి ఇలా వెల్లడించాడు.

"నా మిత్రుల దగ్గరనుంచి వచ్చే ఉత్త రాలవలనే నేను జీవిస్తున్నాను. ఒక మిత్రుడి దగ్గరినుంచి ఉత్తరం వచ్చినప్పుడు, నేను ఆ మిత్రుడిని స్వయంగా కలుసుకుని మాట్లాడినంత ఇదిగా మురిసిపోతుంటాను వివిధ ప్రాంతాలనుంచి నాకు ఉత్త రాలు రావి రోజు అంటూ లేనేలేదు. వాస వానికి తపాలాబ్రోతు రోజూ ఉదయమూ, సాయంకాలమూ-రెండువేళలా - ఉత్తరాలు తెచ్చి ఇస్తూనే ఉంటాడు ఇలా నిత్యమూ వచ్చే ఉత్తరాలు నాకు ఒకకొత్త ఉత్సాహాన్ని ఇవ్వడమే కాదు, అవి నాకెంతో వనికిల్పించి పెడ్తేవి. అందుచేత, నాకు నగటిపూట బాగా కాలక్షేపం అయ్యేది అలా వచ్చిన ఉత్తరాలకి జవాబులు ప్రాయాల్సి వచ్చేదంతోటి—"

ఇతనికి అమిత సన్నిహిత మిత్రుడైన మరొక గొప్ప ఉరుదు కవి, రచయిత అల్లఫ్ హుసన్ అలీ వ్రాసిన "యాద్‌గర్-ఇ-గాలిబ్" వలన ఈ కవి జీవిత విశేషాలు మనకు తెలుస్తుంటాయి. వీరి ఇద్దరి మధ్య 1850 వరకు ఉత్తర ప్రత్యుత్తరాలు జరిగాయి. వీరు వ్రాసుకున్న ఉత్తరాలలో-ప్రియమైన మిత్రమా - సోదరా - లాంటి సంబోధనలు వ్రాసుకునేవాళ్ళట.

పూర్వసంకలనమునందు చేరని మరికొన్ని ఉత్తరాలు "ఉదీ - ఇ - హిందీ" పేరుతో ప్రచురితమైనాయి ఆ పేరుగా క, ఇంతా ఆయన వివిధ విషయాలమీద వ్రాసిన వ్యాఖ్యలు, వరిణయాలు-"తేజ్-హి-తేజ్" "గాలిబ్-లెటెయస్-ఇ-గయెబ్" రచనలు గాక, మరొక అసంపూర్ణంగా వ్రాసి ఉంచిన నవల - శేషించిన ఆయన రచనలుగా మిగిలాయి

గాలిబ్ కవి ప్రముఖ సారస్వత సంస్కర్త కూడా అంటే ఉరుదు పర్షియన్ కవులయందు ఒకరి రచనల్ని మరొకరు తెగబొగడుకునే అలవాటు ఒకటి ఉండేది కాని, గాలిబ్ కవిమాత్రం అలా ఆ ఉరి నిర్భయపరి 15 వ తేదీ రాత్రి కన్నుమూసింది.

తిరుపతి ప్రకాశం పంతులు మునిసిపల్ హైస్కూల్ వార్షికోత్సవం సందర్భంలో పాఠశాల చిత్రలేఖనోపాధ్యాయులు శ్రీ ఎన్.ఎం. మోహన్ చిత్రించిన స్వామి వివేకానంద చిత్రపటాన్ని శ్రీ దేవరకొండ వీరయ్య ఆవిష్కరించినప్పటి చిత్రం

"అభివృద్ధి సాధనకు కలిసికట్టుగా కృషి"

మహేశ్వరం పంచాయతీ సమితిని ప్రారంభిస్తూ ముఖ్యమంత్రి అభ్యర్థన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, మే 15—

అన్ని విధాల వెనుకబడిన గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రజలు, ముఖ్యంగా పంచాయతీల అధ్యక్షులు, విభేదాలను విస్మరించి కృషి చేయాలని ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి మహేశ్వరం పంచాయతి సమితి బ్లాక్‌కు ప్రారంభోత్సవంచేస్తూ పేర్కొన్నారు.

హైదరాబాద్ జిల్లా ఇబ్రహీం పట్నం సమితి మరీ పెద్ద సమితి అయినందువల్ల అభివృద్ధి కృషిని సక్రమంగా నిర్వహించడం సాధ్యపడడంలేదనే కారణంగా గతనెల ఒకటవ తేదీన, ఇబ్రహీంపట్నం సమితిలోని 27 గ్రామ పంచాయతీలను వేరుగా మహేశ్వరం పంచాయతి సమితిగా ఏర్పాటు చేశారు.

ఈ సందర్భంలో ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ప్రసంగిస్తూ, బావుల నిర్మాణానికి ఉద్దేశించి ప్రభుత్వం మంజూరు చేస్తున్న గ్రాంటులను అనేక సందర్భాలలో దుర్వినియోగం చేస్తున్నారని. ఈ విధమయిన దుర్వినియోగాన్ని ప్రజాప్రతినిధులు అరికట్టా లని అన్నారు

ప్రజలు జాగరూకులై వుండి విమర్శలకు బలహీనతకి లోనయేవాడుకాదు. ఎవరయినా ఒక రచనతో, కవో తన రచనలమీద ఆయన అభిప్రాయాన్ని అడిగినప్పుడు బాలా నిశితంగా మొగమోటానికి తావు లేకుండా తనఅభిప్రాయాన్ని వెల్లడించేవాడు అందుకే "ఎవరి రచనలనుగాని భట్రాజు పలె పొగడలేను" అనేవాడట

ఈయన ఉత్తరాలు చారిత్రకంగాకూడా ఎంతో ప్రాముఖ్యం గలవి. 19 వ శతాబ్దం మధ్య ప్రాంతంలో ఢిల్లీ ప్రాంత మందలి విషయాలు ఈయన ఉత్తరాలవలన తెలుస్తుంటాయి. అంతేకాదు, ఇవి ఆయన వ్యక్తిత్వాన్ని కూడా తెలియజేస్తుంటాయి

1867 ఆగస్టు 26వ తేదీన ఉత్తరం వ్రాసే నాటికి గాలిబ్ కవి తన జీవిత యాత్ర యందు అంతిమ దశలో వున్నాడు. అందుకే ఆయన తన మిత్రుడైన వజ్యుద్ - ఉల్ - హక్ వజ్యుద్‌కి వ్రాసిన ఆ ఉత్తరంలో అతను వ్రాసిన ఉత్తరాలకు జవాబు వ్రాయలేకపోయిన తన అశక్తతకి చింతిస్తూ ఇలా వ్రాశాడు "నీ ఉత్తరాలు అన్నీ ఎప్పటికప్పుడు నాకు అందుతూనే ఉన్నాయి కాని, వాటికి నేను జవాబు వ్రాయలేక పోయాను. ఇప్పుడు నేను పడకమీద పడు కుని, వ్రాయవలసిన వారినిపేరు ఏర్పడ్డాయి రాసురాను అలాకూడా వ్రాయలేని స్థితిలోకి దిగజారి పోతున్నాను.

నా చేతి వ్రేళ్ళు వణకడం ఆరంభిం చాయి, కండ్ల చూపు మందగించింది. ఈ ప్రపంచంనుంచి మరో ప్రపంచ యాత్రకి తయారవుతున్న బాటసారిగా నీవు నన్ను గుర్తించాలి."

అదే సంవత్సరం గాలిబ్ మరొక మిత్రు డికి వ్రాసిన ఉత్తరం. షాజహాన్ కాలము నందు ఫిమర్‌ఖండ్ మంచి భారతదేశం మీద జరిగిన దుండగాళ్ళల వంటి చారిత్రక విషయాలను చిత్రిస్తూ వ్రాయబడింది

ఒక సుదీర్ఘమైన పద్య రచన చేసి పంపించినందుకు-లక్నో నవాబు-అయిన వేల రూపాయలు విలువ చేసే బహుమతి ఇచ్చాడు, కాని అది అన్యుల పాలయింది ఈ విషయం తన అంతిమ కాలానికి కొంచెం ముందు రోజులలో నవాబుకు తెలియజేశారు కాని స్మృత్యుచేత గాలిబ్ కవి 1869 ఫిబ్రవరి 15 వ తేదీ రాత్రి కన్నుమూసింది.

"ప్రతి పౌరుడు రక్షణ సన్నాహాలలో పాత్ర వహించాలి"

జనరల్ కె. ఎస్. తిమ్మయ్య ఉద్బోధ

ఉదకమండలం, మే 15— సైనిక దళాల మాజీ ప్రధానాధికారి జనరల్ కె. ఎస్. తిమ్మయ్య మొన్న ఇక్కడ "విజయపథం" ప్రదర్శన పారితోషిక్యోత్సవ పథకు అధ్యక్షత వహిస్తూ, ఇండియాకు చైనావల్ల ప్రమాదం దీర్ఘకాలం కొనసాగుతుందని, అందువల్ల ప్రతివారు రక్షణ కార్యక్రమాలలో ఉత్సాహ పూర్వకమైన పాత్ర వహించి, దేశంకోసం అవసరమైన త్యాగాలు చేయాలని విజ్ఞప్తి చేశారు.

ఆత్యయికస్థితి ప్రాముఖ్యత గుర్తింపు ముఖ్యంగా దక్షిణాదిలో రానురాను తగ్గిపోతు న్నందుకు ఆయన తన విచారం వెలిబు చ్చారు.

కేంద్ర రేడియో, సమాచార శాఖ ప్రదర్శన విభాగంవారు ఏర్పాటు చేసిన ఈ ప్రదర్శనకు మద్రాసు హైకోర్టు న్యాయ మూర్తి శ్రీ కె. వీరాస్వామి ప్రారంభోత్సవం చేశారు.

ఆత్యయికస్థితిలో తన బాధ్యతలను ప్రజలు గుర్తించగలిగేటట్టు చేయాలని శ్రీ వీరాస్వామి ఈ సందర్భంలో అన్నారు.

విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లి దండ్రుల ప్రయోజనార్థం జూన్ ఒకటవ తేదీనుంచి 15 వ తేదీవరకు వృత్తి, విద్య గురించి సలహాలనిచ్చే ఉద్యమాన్ని నిర్వ హించడానికి కార్మికమంత్రి శ్రీ ద్రావిడ్ సూచనపై "పేరెంట్స్ అసోసియేషన్" అను పేరిట ఒక కొత్త సంస్థను ఏర్పాటు చేసి నట్టు ఇందూర్ వార్త.

వర్గీకృత ప్రకటనలు

ట్రాక్టర్ స్పేరు పార్టు

అన్ని మోడల్సు పెర్గుసన్, ఉర్సస్ ట్రాక్టర్లకు స్పేరు పార్టు మావద్ద దొరుకును. రావ్ సన్స్, బందరురోడ్, విజయవాడ.

పెండరు నోటీసు

అంతర్వేది గ్రామ పంచాయతీ, రాజోలు తా॥ 21-5-1968 వ తేదీ వరకు ఈ దిగువ సంతకం చేసినవారిచే అంతర్వేది గ్రామ పంచాయతీకి 50 కిరోసిన్ పీపా దీపములకు సామానులు సప్లయి చేయుటకు సీలుచేసిన పెండర్లు తీసుకొనబడును. ఇందుకు సంబం ధించిన వివరములు ఈ పంచాయతి ఆఫీసుకు వ్రాసి కనుగొనవచ్చును. పెండరు దరఖాస్తుతో డిపాజిట్టు 100 రూపాయలు చెల్లింపవలెను

బి. సుబ్బారావు, ప్రెసిడెంట్

వేలం ప్రకటన

"బంగారు గజల వడ్డాణము, గాజులు.
చెయిన్, రాళ్ళు నెక్‌లెస్ వేలం"

తెనాలి వాస్తవ్యులు, పాన్ బ్రోకర్సు, షా సాగర్‌జీ కేసరీమల్ అండ్ కో, వారి వద్ద తెనాలి తాలూకా, కంచర్లపాలెం వాస్త వ్యులు చుక్కపల్లి వెంకయ్యగారి తుమ్మడ్డు బంగయ్యగారు పాన్ టిక్కట్టు నెం. 555/7-8-61, పాన్ టిక్కట్టు నెం. 673/30-8-61 వ తేదీలలో తాకట్టు పెట్టి నిర్ణీత కాలములో తీసుకొనకపోవుటవలన పై వస్తువులు 30-5-68 వ తేదీన ఉదయం 9 గంటలకు తెనాలిలో మార్వాడి దేవ స్థానము వద్ద క్యాటలాగులోని ప్రచురణ ప్రకారం నాచే వేలం చేయబడును.

ఇట్లు,
ఎం. వరదేశరావు,
గవర్నమెంటు ఎగ్జామ్డు పబ్లిక్ ఆక్షనర్,
తెనాలి.

పెండరు నోటీసు

తణుకు పంచాయతీ కార్యాలయము

20-5-1968 వ తేదీ సాయంత్రం 4 00 గంటలలోగా 1968-64 సం॥నకు ఈ పంచా యతికి కావలసిన యీ దిగువ నుదహరిం చిన సామగ్రి సప్లయి చేయుటకుగాను సీలు చేసిన పెండర్లు యీ దిగువ నుదహరించిన వారికేగాని, వారిచే అధికారము పొందిన వారిచే గాని తీసుకొనబడి అదే రోజు సాయంత్రం 4-30 గంటలకు తెరవబడును. మిగతా వివరములు కార్యాలయము పని చేయు వేళలయందు తెలుసుకోవలెను.

పెండరు దరావత్తు

1. నైట్‌సాయిల్ బిన్నులు 1½' × 1'-0-18 గేజి
2. 4 గాలనులు మరియు 3 గాలనుల బకెట్లు } రు. 50/-
3. R.C.C రస్ట్ బిన్నులు- 3'-0 × 3'-0 — 25/-
4. డస్టు బిన్నుల మూతలు. 3'-0 డయా-18 గేజి — 10/-
5. మగ్గు — 10/-
6. H.S.D. ఆయిల్, ఇంజన్ ఆయిల్ 40, ఇంజనుఆయిల్ 50. గ్రీజు, మలేరియా "బి" ఆయిల్ — 50/-

నోటు: అయిటమ నెం 3 కు ఎగ్జామ్డు కంపెనీలనుండి మాత్రమే కోరడమైనది.

(సం) యస్. నరసింహరావు,
కార్యనిర్వహణాధికారి.

8-5-68

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి ప్రచురణలు

డాక్టర్ సీతారామయ్యకు బహూకరణ

హైదరాబాద్, మే 15 — ప్రసిద్ధ శాస్త్ర జ్ఞుడు డాక్టర్ కె సీతారామయ్యకు ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య అకాడమి తెలుగులో ప్రచురించ

ఆభరణాలపై రైతులకు ఋణ సౌకర్యాలు

బంగారం కంట్రోలు నిబంధనల వల్ల కలిగే ఇబ్బందుల తొలగింపుకు యోచన

దేశంలో బంగారం అక్రమ రవాణా చాలావరకు తగ్గిపోయినట్టు బోర్డు అధ్యక్షుడు శ్రీ కోటక్ వివరణ

బొంబాయి, మే 14—

గ్రామీణ ప్రాంతాలలో రైతులు ఆభరణాలపై ఋణ సౌకర్యాలను పొందడంలో బంగారం కంట్రోలు నిబంధనల వల్ల కొన్ని ఇబ్బందులకు గురి అవుతున్నారని. అందుచేత ఈ ఇబ్బందులను తొలగించడానికి తగు చర్యలు తీసుకునే విషయమై కంట్రోలు బోర్డు యోచిస్తున్నదని బోర్డు చైర్మన్ శ్రీ జి. బి. కోటక్ నే డిక్కడ తెలియజేశారు.

శ్రీ కోటక్ నే డిక్కడ జరిపిన పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ బంగారం కంట్రోల్ నిబంధనలను అమలు జరపడంలో సాధించిన అభివృద్ధి, బంగారం అక్రమ రవాణాను అరికట్టడంలో ఈ నిబంధనల తోడ్పాటు, బంగారం అవసరాలు, ధరలు తగ్గించడంలోను సాధించిన అభివృద్ధిని గురించి వివరించారు.

బోర్డు కార్యదర్శి డాక్టర్ ఎన్. ఎ. శర్మ మాట్లాడుతూ బంగారం కంట్రోల్ నిబంధనలను ఆధారం చేసుకుని రిజర్వు బ్యాంకి అధికారులు బంగారంపై అప్పు లివ్వడాన్ని తగ్గించాలని కమర్షియల్ బ్యాంకులకు ఆదేశాలివ్వడంవల్ల గ్రామీణ ప్రాంతాలలో రైతులకు పరవతి సౌకర్యాలు వన్నగిరినవని చెప్పారు.

బంగారం ధరను అంతర్జాతీయ మార్కెట్ ధరతో సమానంగా వుండేటట్టు చేయడానికి రిజర్వు బ్యాంకి పై తర్వాత తీసుకున్నదని, ఈ పరవతి సౌకర్యాలు కూడా ఒకటి నుంచి నాలుగు శాతం వరకు తగ్గవచ్చునని ఆయన అన్నారు. అందుచేత రైతులకు కలిగిన ఇబ్బంది స్వల్పమైనదే నన్నారు.

గ్రామీణ ప్రాంతాలలో బంగారం కాకట్లపై సుమారు ఏటా 50 కోట్ల రూపాయల ఋణం లభిస్తున్నదని. దానిలో 25 కోట్ల మేరకు వ్యవసాయ అవసరాలకే తీసుకొనడం జరుగుతున్నదని శ్రీ శర్మ తెలియజేశారు.

వ్యవసాయ అవసరాలకు సంబంధించి సంతవరకు రైతులు ఋణ సౌకర్యాలను పొందడంలో కంట్రోలు నిబంధనల వల్ల కలుగుతున్న ఇబ్బందులను తొలగించే విషయమై కంట్రోల్ బోర్డు పరిశీలిస్తున్నదని శ్రీ కోటక్ చెప్పారు.

విలేకరుల ప్రశ్నలకు శ్రీ కోటక్ సమాధాన మిస్తూ కంట్రోల్ విధానం జయాపజయాలను గురించి నిర్ధారించడం ఇప్పుడే సాధ్యపడదనిఅన్నారు. ఈ విధానం సాంఘిక సంస్కరణవంటిదని, లక్ష్యాన్ని సాధించడానికి కొంతకాలం పట్టవచ్చునని ఆయన అన్నారు

నాలుగు మాసాల క్రిందటనే ఈ కంట్రోల్ విధానం ప్రవేశపెట్టబడిందని దీనివల్ల ప్రధాన లక్ష్యమైన బంగారం దొంగ రవాణా చాలా వరకు అరికట్ట బడిందని ఇది ముఖ్యమైన పరిణామమని శ్రీ కోటక్ పేర్కొన్నారు.

ఈ కంట్రోలు నిబంధనలను ప్రవేశపెట్టిన తర్వాత బంగారం దొంగ రవాణా 1960-62 మధ్యకాలంలో కంటె చాలవరకు తగ్గిపోయినదని శ్రీ కోటక్ ఉద్ఘాటించారు.

అంతర్జాతీయ మార్కెట్‌లో బంగారం ధర తగ్గుముఖం పట్టిన సూచనలు కానవచ్చినవని, బంగారం అక్రమ రవాణాదారులకు ప్రధానంగా అవకాశాలు కలుగజేస్తున్న లండన్‌లోని బంగారం శుద్ధి సంస్థలలో ఒత్తిడి తగ్గిపోయినదని రూపాయికి మార్కెట్ విలువ బలపడినదని శ్రీ కోటక్ వివరించారు.

దేశంలో బంగారంధర ఇటీవల కొద్దివారాలుగా హెచ్చుతున్నదని, అయితే ఈ పెరుగుదల అక్రమ రవాణా తిరిగి పెద్దయెత్తున కొనసాగడానికి తోడ్పడలేదని ఆయన స్పష్టీకరించారు.

గత మేనాటిలో (కంట్రోలు నిబంధనలు ప్రవేశపెట్టడానికి ముందు) దేశంలో బంగారం ధర పడిపోయినదని అన్నారు. ఇప్పుడు బంగారం ధర హెచ్చడానికి సీజను కారణమని. ఈ పెరుగుదల పరిస్థితిని కంట్రోలు బోర్డు పరిశీలిస్తూనే వున్నదని ఆయన చెప్పారు.

దేశంలో బంగారం ధర శాశ్వతంగా తగ్గిపోవడానికి తగిన వ్యవధి, కృషి అవసరమని శ్రీ కోటక్ వివరించారు.

వ్యక్తులు, ప్రైవేట్ సంస్థల వద్దగల బంగారం నిల్వలు ఆశించినంతగా ప్రభుత్వానికి లభించలేదని ఈ నిల్వలలో కొద్ది భాగం మాత్రమే లభించినవని ఆయన వెల్లడించారు.

12 వేల మందిచే బంగారం నిల్వల ప్రకటన

దేశంలో ఇప్పటి వరకు కంట్రోల్ నిబంధనలననుసరించి, మొత్తం 12 వేల మంది తమ వద్ద గల బంగారం నిల్వలను ప్రకటించారని వీరు అంతర్జాతీయ మార్కెట్ ధర ప్రకారం వీరు కోట్ల రూపాయల విలువగల 126 లక్షల గ్రాముల బంగారాన్ని ప్రభుత్వానికి అప్పగించారని డాక్టర్ శర్మ తెలియజేశారు.

రిజర్వుబ్యాంకి అంచనాల ప్రకారం దేశంలోని వ్యక్తులు, ప్రైవేట్ సంస్థలవద్ద అంతర్జాతీయ మార్కెట్‌ధర ననుసరించి మొత్తం 2,000 కోట్ల రూపాయల విలువ చేసే బంగారం నిల్వలు కలవని ఈ మొత్తంలో 10 నుంచి 20 శాతం మేరకు ఆభరణాల రూపంలోలేని బంగారం నిల్వలు కలవని ఆయన వెల్లడించారు.

బంగారం మెరుగుపెట్టేవారివద్ద, దీలర్లవద్ద కంట్రోలు నిబంధనలు ప్రవేశపెట్టిన నాటికి అంతర్జాతీయ మార్కెట్‌ధర ప్రకారం మొత్తం 14 కోట్ల రూపాయల విలువగల, ఆభరణాలు, ఆభరణాల రూపంలో లేని బంగారము కలదని. (ఇండియన్ మార్కెట్ ధర విలువ 28 కోట్లు.) ఆయన చెప్పారు.

బర్మీస్ మంత్రితో శ్రీ దినేష్‌సింగ్ భేటీ

రంగూన్, మే 14— ఇండియా ఉపవిదేశాంగ మంత్రి శ్రీ దినేష్‌సింగ్ నిన్న బర్మా విదేశాంగమంత్రి ఉథాంట్‌తోను, వ్యవసాయ మంత్రి బ్రిగేడియర్ టిన్‌పేతోను చర్చలు జరిపారు.

ఇండియా రాయబారి శ్రీ ఆర్. ఎస్. మణి తన గౌరవార్థం చేసిన విందుకు శ్రీ దినేష్‌సింగ్ హాజరైనారు.

పునాది రాయిపై ఓడయర్ పేరు తొలగింపు

సియాల్‌కోట మునిసిపల్ చైర్మన్ ఉత్తరువు

కరాచీ, మే 14 — సియాల్‌కోట వాటర్ వర్క్స్ పునాది రాయిపై వున్న జనరల్ ఓడయర్ పేరును తొలగించి వేయవలసిందిగా మునిసిపల్ చైర్మన్ ఉత్తరువు చేశారు.

స్వాతంత్ర్యోద్యమ కాలంలో జలియన్ వాలాబాగ్ కాల్పులకు జనరల్ ఓడయర్ బాధ్యుడన్న విషయం అందరకు తెలిసినదే

వేలాది స్వాతంత్ర్య వీరుల ప్రాణాలను బలిగొన్న ఓడయర్ పేరును ఇంకా శంకస్థాపన ఫలకంపై వుంచడం అగౌరవమని మునిసిపల్ కమిటి సభ్యులొకరు ఇటీవల చేసిన వ్యాఖ్యానాన్ని పురస్కరించుకొని చైర్మన్ ఈ ఉత్తరువును జారీ చేశారు.

ప్రధాని నెహ్రూ గోవా పర్యటన

22 నుంచి 25 వ తేదీ వరకు

న్యూఢిల్లీ, మే 14— ఈ నెల 22 వ తేదీ నుంచి 25 వ తేదీ వరకు ప్రధాని నెహ్రూ గోవాలో పర్యటించగలరని నే డిక్కడ అధికారవర్గాల తెలిసింది.

పదిహేడు మాసాల క్రితం గోవావిమోచన పొందిన తర్వాత శ్రీ నెహ్రూ అక్కడికి వెళ్ళడం ఇదే ప్రథమం.

గోవాలో పర్యటించే నాలుగు రోజులలోను ఆయన పెక్కు కార్యక్రమాలలో పాల్గొంటారు వివిధ ప్రాంతాలలో ఏర్పాటయ్యే నాలుగు బహిరంగ సభలలో కూడా ప్రసంగిస్తారు. అధికార అనధికార స్థాయిలలో ఆయన పర్యటన కార్యక్రమానికి తుది రూపం ఇవ్వబడుతున్నది.



సింహళం యునైటెడ్ నేషనల్‌పార్టీ ఉపనాయకుడు శ్రీ జె. ఆర్. జయవర్ధనే మొన్న ఢిల్లీలో వైస్-ప్రెసిడెంట్ జాకిర్ హుస్సేన్‌ను కలుసుకున్నప్పటి చిత్రం

రాష్ట్రంలోని బంజరు భూముల పంపిణీ

లోగడ జారీ అయిన నిబంధనల సడలింపు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, మే 14—

బంజరు భూము లన్నిటిని సైన్యంనుంచి తిరిగి వచ్చేవారికి కేటాయించాలన్న ఉత్తర్వును రాష్ట్ర ప్రభుత్వం సవరించింది.

ఈ అంశం పునః పరిశీలన తర్వాత ప్రభుత్వం ఈ నిర్ణయానికి వచ్చింది.

ప్రభుత్వం చేసిన కొత్త నిర్ణయం ప్రకారం పది వేల ఎకరాల మాగాణిభూమి, మరి పన్నెండువేల ఎకరాల మెట్టభూమి భూమిలేని వ్యవసాయ కూలీలకు కేటాయింపబడింది.

1963-64 సంవత్సరం నుంచి మూడు సంవత్సరాల కాలంలో ఈ భూములలో అయితే రెండు వందల కుటుంబాలను స్థిర పరచగలరని తెలుస్తున్నది.

ఈ పథకం అమలు జరపడానికి 71 లక్షల రూపాయలు ఇచ్చుకాగలవు.

ఈ భూములకు సహకార వ్యవసాయ సంఘాలను ఏర్పాటు చేయాలని కూడా ప్రభుత్వం సంకల్పించింది.

వీటిని బ్రిటన్‌లో వున్న వాటి వద్దతిలో ఏర్పాటు చేస్తారు.

సలాల్ జల విద్యుత్ ప్రాజెక్టు

ప్రాథమిక పరిశీలన అక్టోబర్ నాటికి పూర్తికాగలదట

జమ్మూ, మే 15—సలాల్ జల-విద్యుత్ ప్రాజెక్టుకు సంబంధించిన ప్రాథమికదర్యాప్తు వచ్చే అక్టోబర్ నెలనాటికి పూర్తికాగలదని తెలుస్తున్నది.

ఈ ప్రాజెక్టు నివేదిక ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగిసేనాటికి రూపొందించబడగలదని, తర్వాత దానిని కేంద్రజల, విద్యుత్ సంస్థ పరిశీలనకు అందజేస్తారని కూడా తెలియవచ్చింది.

జమ్మూకు 57 మైళ్ళ దూరంలో ఈ ప్రాజెక్టు స్థలం వున్నది. ప్రాజెక్టు నిర్మాణం పూర్తి అయితే 450 అడుగుల జలపాతం ఏర్పడుతుంది. 50 కోట్ల రూపాయలు ఖర్చు కాగల ఈ జల విద్యుత్ ప్రాజెక్టు నిర్మాణంవల్ల 3.5 లక్షల కిలోవాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తి కాగలదని భావిస్తున్నారు.

కరైకాల్ మునిసిపాలిటీలో అధికార భాషగా తమిళం ఉపయోగించడానికి సంకల్పించినట్టు తెలుస్తున్నది.

జన సంఘం ఎదుర్కొనవలసి వచ్చిందని చెప్పారు.

భారతీయ జన సంఘం మంగుళూరు శాఖ కార్యదర్శి శ్రీ జి. రమేష్ కామత్ ఒక ప్రకటన చేస్తూ డాక్టర్ రఘువీర మరణం దేశానికి తీవ్ర నష్టమని అన్నారు.

లడఖ్‌లో భారత యుద్ధ ఖైదీల విడుదల

మే 17 న జరగలదని ప్రకటన

న్యూఢిల్లీ, మే 14—చైనీయులు మే 17 వ తేదీన మరి 160 మంది భారతీయ యుద్ధ ఖైదీలను స్పాంగుర్ సరస్సుకు పశ్చిమంగా విడుదలచేస్తారని ఇండియా విదేశాంగ శాఖ ప్రతినిధి నిన్న ఇక్కడ తెలియజేశారు.

ఈ 160 మందిలో 16 మంది గాయపడినవారు. అనారోగ్యులు వున్నారు. భారతీయ యుద్ధఖైదీలను చైనావారు లడక్ ప్రాంతంలో విడుదలచేయడం ఇదేప్రథమం

మే 15 వ తేదీన 353 మంది గల మరొక బృందాన్నికూడా బుమ్లావద్ద చైనా విడుదల చేస్తుందని విదేశాంగశాఖ ప్రతినిధి అన్నారు.

ఈరెండు బృందాల విడుదలతో మొత్తం 2330 మంది భారతీయ యుద్ధ ఖైదీలను చైనా ఇండియాకు అప్పగించినట్టవుతుంది. పెకింగ్ ప్రభుత్వంమొత్తం 3213 మంది భారతీయ సైనికులను తననిర్బంధంలోనికి తీసికొన్నది.

పడవ ప్రమాదంలో పెండ్లి బృందం దుర్మరణం

షిమోగా, మే 14 — నగర్ తాలూకాలోని వందగడ్డ గ్రామం సమీపంలో నిన్న సాయంకాలం కారావతి నదిని దాటుతున్న పెండ్లి వారు పోటు తిరుగబడి పోవడం వల్ల నదిలో మునిగిపోయారు. వీరిలో నూతన వధూవరులతో సహా ఏడుగురు పురుషులు, ముగ్గురు స్త్రీలు, ముగ్గురు పిల్లలు వున్నారు.

పోలీసులు మృత దేహాల కోసం గాలిస్తున్నారు.

అఖిలభారత హయ్యర్ సెకండరీ పరీక్షలు

పథకానికి కేంద్ర సెకండరీ విద్యా సంఘం ఆమోదం

న్యూఢిల్లీ, మే 14— 1966 సంవత్సరం నుంచి అమలు జరుగనున్న అఖిల భారత హయ్యర్ సెకండరీ పరీక్షల నిలబెట్టడం సంబంధించిన ఒక పథకాన్ని సెకండరీ విద్యా కేంద్ర సంఘం ఆమోదించింది.

ఈబోర్డుచేగుర్తించబడిన అన్నిపాఠశాలలలోను 1963-64 విద్యా సంవత్సరం నుంచి కొమ్మిడివ తరగతిలో ఈ పథకాన్ని ప్రవేశపెడతారు.

ప్రస్తుతంలో 365 సెకండరీ పాఠశాలలు ఈ బోర్డును అనుబంధించి వున్నవి.

సైనిక నిబంధితో సహా కేంద్ర ప్రభుత్వోద్యోగుల పిల్లల సౌకర్యార్థమై 1963-64 లో 30 కేంద్ర పాఠశాలలు స్థాపించాలక కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది.

1964 సంవత్సరం నుంచి జరిగే పరీక్షలకు, హిందీ బోధనా భాషగాగల విషయాలలో ఇచ్చే ప్రశ్నా పత్రాలను ఇంగ్లీషు, హిందీలోకూడా ఇవ్వాలని బోర్డు నిశ్చయించింది.

ప్రస్తుతానికి సెకండరీ విద్యాబోర్డు జరిపే పరీక్షలకు ఆధునిక భారతీయ భాషలుతప్ప మిగిలిన విషయాలకు ఇంగ్లీషులోనే ప్రశ్నా పత్రాలు ఇస్తున్నారు.

తెలుగు ఫిలిం తారల ఉత్సవాలు

మొత్తం రు. 650 వేలు వసూలు కాగలదని ప్రభుత్వ ప్రతినిధి వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మే 14—విజయవాడ కర్మాలు, హైదరాబాద్‌లలో ఏర్పాటు చేస్తున్న ఆంధ్ర ఫిలిం తారల ఉత్సవాలకు ఆరు లక్షల 60 వేల రూపాయలు వసూలు కాగలదని అశిస్తున్నామని, ఈ డబ్బును రక్షణ నిధికి సమర్పించగలమని రాష్ట్ర సమాచార శాఖ డైరెక్టర్ శ్రీ నరేంద్ర లూథర్ నే డిక్కడ పత్రికా విలేకరులకు తెలియజేశారు.

ఈ ఉత్సవాలను రాష్ట్ర రక్షణ కమిటీ వారు ఏర్పాటు చేస్తున్నట్టు ఆయన తెలిపారు. ఈ ఉత్సవాలకు సంబంధించిన ప్రత్యేక సంచికను ప్రచురిస్తున్నట్టుచెప్పారు. ఈ సంచిక ద్వారా అదనంగా 35 వేల రూపాయలు వసూలు కాగలదని అన్నారు

ఈ ఉత్సవాల నిర్వహణకు మొత్తం 30 వేలు ఖర్చుకాగలదని ఆయన చెప్పారు ఉత్సవాలకు డైరెక్టర్ పి. పుల్లయ్య కన్వీనర్‌గా వున్నారు.

హైదరాబాద్‌లో జరుగనున్న ఈ ఉత్సవాలకు ఉపరాష్ట్రపతి డాక్టర్ జాకిర్ హుసేన్, రాష్ట్ర గవర్నర్, ముఖ్యమంత్రి ప్రభృతులు హాజరవుతున్నారు.

హైదరాబాద్‌లో ఈ టిక్కెట్లకు బదులు 1 75 లక్షల రూపాయల రక్షణ బాండ్లు విక్రయింపబడినట్టు శ్రీ లూథర్ తెలియజేశారు.

సియాంగ్ డివిజన్ సరిహద్దులో చైనా సేనల సమీకరణ

షిల్లాంగ్, మే 14— వీపాలో వి సియాంగ్ డివిజన్ సరిహద్దుకు అవతలివైపున చైనా వారు తమ సైనిక దళాలను సమీకరిస్తున్నట్టు సరిహద్దు ప్రాంతాల నుంచి వచ్చిన గ్రామీణ ప్రజలు తెలియజేశారు

వీరు మనిగాంగ్, బ్యూటింగ్‌ల నుంచి వచ్చారు.

గత మూడు వారాల నుంచి ఆ ప్రాంతంలో చైనా వారు సైనికసమీకరణ జరుపుతున్నట్టు వారు తెలియచేశారు.

శ్రీ జె. కె. భాన్‌స్లే మరణం

సరిస్కా (అల్వార్), మే 14 — జాతీయ క్రమశిక్షణ పథకం డైరెక్టరు శ్రీ జె కె భాన్‌స్లే హృద్రోగంవల్ల నేటి రాత్రి ఇక్కడ మరణించారు.

జీవిత విశేషాలు

58 సంవత్సరాల వయస్సులో మరణించిన శ్రీ జె కె. భాన్‌స్లే బొంబాయికి 200 మైళ్ళ దూరంలోవున్న సవంత్‌వాడి గ్రామానికి చెందినవారు. ఆయన సంపన్న వైశ్య మరాఠీ కుటుంబంలో జన్మించారు.

ఆయన సుదీర్ఘ వర్గ శిక్షణ పొంది బ్రిటిష్ సైన్యంలో చేరారు.

రెండవ ప్రపంచ యుద్ధానికి ముందు ఆయన బ్రిటిష్ సైన్యంలో లెఫ్టినెంట్ కర్నల్‌గా పనిచేశారు.

యుద్ధకాలంలో ఆయన మలయా నుంచి బాస్ చంద్రబోస్‌ను కలుసుకున్నారు అక్కడ "ఇండియన్ నేషనల్ ఆర్మీ"లో చేరి 1946 లో దాని ప్రధాన అధికారి అయ్యారు.

తరువాత ఆయన బ్రిటిష్‌వారికి ఖైదీగా పట్టుబడి. చారిత్రాత్మకమైన ఎర్రకోటలో విచారణ అనంతరం 1946 లోనే విడుదల చేయబడ్డారు.

ఇండియాకు స్వాతంత్ర్యం సిద్ధించిన అనంతరం ఆయన కాంగ్రెస్‌లో చేరి వల్లభాయి పటేల్‌కు సన్నిహిత సహచరుడుగా పని చేశారు.

ప్రప్రథమ సాధారణ ఎన్నికలలో కాంగ్రెస్ టిక్కెట్‌పై గెలుపొంది పునరావాసశాఖ ఉపమంత్రిగా నియమితులైనారు.

1954 లో ఆయన ఢిల్లీలో కస్తూరిబాయ్ నికేతన్‌లోని శరణార్థుల పిల్లలకు జాతీయ క్రమశిక్షణ పథకాన్ని కనుగొన్నారు.

సంయుక్త మహారాష్ట్ర సమస్య సందర్భంగా ఆయన రెండవ సాధారణ ఎన్నికలలో వోడిపోయారు.

తరువాత ఆయన జాతీయ క్రమశిక్షణ పథకం డైరెక్టర్‌గా నియమితులైనారు.

తెనాలి ఆస్పత్రిలోని మృత శిశువు

కుక్క నోట కరచుపోయిన దుస్సంఘటన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తెనాలి, మే 14—బాపట్లకు చెందిన గామస్థురాలు శ్రీమతి కె. మరియమ్మ స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో నేటి సుర్యాస్తం మగశిశువును ప్రసవించినదని, ఆ శిశువును కుక్క అపహరించుకుపోయి ఒక కాలును, ఒక చేతిని తినివేసినదని తెలియవచ్చింది

శ్రీమతి మరియమ్మకు వివాహమై 15 సంవత్సరాలు గడచిన తర్వాత ఇదే మొదటి కాన్పుఅని తెలుస్తున్నది. ఆమె వయస్సు 30 సంవత్సరాలు.

శ్రీమతి మరియమ్మ ప్రసవించిన కొద్ది నిమిషాలకు ఒక కుక్క, ఆసుపత్రిలో ప్రవేశించి శిశువును మునిసిపల్ రోడ్డులో సుమారు 50 గజాల దూరానికి తీసుకొని వెళ్ళి కాలు, చేయి తినివేసినదట.

ఆసుపత్రిలో అసిస్టెంట్ సర్జన్ వైద్యకళవారితో మాట్లాడుతూ శ్రీమతి మరియమ్మ మృత శిశువును ప్రసవించినదని ఆ శిశువు భౌతిక దేహాన్ని "కోటి" బాక్సులోపెట్టి శవాలను కాల్చాల్సిన చోట వుంచే గది వద్దకు తీసుకొనిపోగా, ఆ గది తాళం వేసి వున్నదని, అందుచేత గది తాళంచెవి తీసుకుని రావడానికి శిశువు దేహం వున్న బాక్సును గది బయటనే వుంచి వెళ్ళినదని, ఈ లోపుగా ఒక కుక్క, ఆసుపత్రి గోడ దూకి లోపలికి ప్రవేశించి బాక్సులోవున్న శిశువు భౌతిక దేహాన్ని బయటకు తీసుకుపోయినదని చెప్పారు. తగు జాగ్రత్తలు తీసుకొనవలసిందిగా ఆసుపత్రి సిబ్బందికి వెంటనే ఆదేశాలు పంపినట్టు ఆయన తెలియజేశారు.

వీధికుక్కల బెడద తగ్గించడానికి తోడ్పడవలసిందిగా మునిసిపల్ అధికారులను కోరినట్టు ఆయన చెప్పారు.

బోలీవియా కమ్యూనిస్టుపార్టీ విస్తృత సమావేశం మే 28 వ తేదీనగాక, జూన్ 18 వ తేదీన జరుగుతుందని ప్రకటించబడింది.

న్యూయార్క్ కాటన్

న్యూయార్క్, మే 14 —	
ఓపెనింగ్	32.50
క్లోజింగ్	32 50

దేశంలో సహకార సేద్యం విస్తరణ

ఈ ప్రణాళికలో 318 ప్రయోగాత్మక పథకాలను అమలు జరపనున్నట్టు వార్త

న్యూఢిల్లీ, మే 14—

సహకార వ్యవసాయాన్ని అమలు జరపడానికి తృతీయ ప్రణాళికాకాలంలోని మిగత భాగంలో దేశ మంతట మొత్తం 318 ప్రయోగాత్మక పథకాలను ప్రారంభించగలరని తెలియవచ్చింది.

ప్రతి పైలట్ ప్రాజెక్టులోను పదిసహకార సేద్య సంఘాలను నిర్వహిస్తారు. ఈ ప్రాజెక్టులు దేశంలో సహకార వ్యవసాయ రంగాన్ని విస్తృతం చేయడానికి ఈ పథకాలను ఆధునిక పద్ధతులపై అమలు జరుపుతారు.

గత ఫిబ్రవరి నాటికి దేశంలో మొత్తం 688 పైలట్ ప్రాజెక్టులు పనిచేస్తున్నవనీ వీనిలో 12,251 మంది సభ్యులుగా కలరనీ, మొత్తం 77,427 ఎకరాల భూమి వీని ఆధ్వర్యంలో సాగు చేయబడుతున్నదనీ తెలియవచ్చింది.

గత ఫిబ్రవరి నాటికి దేశంలో 717 సహకార వ్యవసాయ సంఘాలు పని చేస్తున్నవనీ, ఈ సంఘాలలో మొత్తం 15437మంది సభ్యులు కలరనీ, 95,591 ఎకరాల భూమి సాగులో వున్నదని ప్రకటించారు.

సహకార వ్యవసాయ పథకాలకు పంజాబ్, రాజస్థాన్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్‌లలో మంచి ప్రోత్సాహం లభిస్తున్నది. దక్షిణాది రాష్ట్రాలలో ఈ పథకాలు సంతృప్తికరంగా కొనసాగడం లేదని తెలుస్తున్నది.

చైనా, రష్యా కమ్యూనిస్టు పార్టీల చర్చలు

జులై అయిదునుంచి ప్రారంభం

పారిస్, మే 14—చైనా, రష్యా కమ్యూనిస్టు పార్టీల మధ్య వచ్చే జులై అయిదవ తేదీనుంచి మాస్కోలో తర్పణ విధానం ప్రారంభం కాగలదని నవ చైనావార్తా సంస్థ ప్రకటించింది.

ఈ తేదీని బోలీవియన్ పార్టీ ప్రతిపాదించగా చైనా ఆమోదించినట్టు కూడా ఈవార్తా సంస్థ తెలిపింది.

తర్పణ నిమిత్తం మాస్కోకు ఒక ప్రతినిధి వర్గాన్ని పంపడానికి లోగడ చైనా కమ్యూనిస్టుపార్టీ అంగీకరించింది.

ఇండో-పాక్ మంత్రుల చర్చలు

ఢిల్లీకి భుట్టోరాక

న్యూఢిల్లీ, మే 19— ఇండో-పాక్ తర్పణలో ప్రధాన సమస్యలను పరిష్కరించుకొనడంలో ఉభయపక్షాల వారు పన్నిహితమయినప్పుడు గాని, లేదా అలా సన్నిహితమవడానికి తగిన అవకాశాలు ఖచ్చితంగా వున్నవని భావించినప్పుడు గాని మూడవ పక్షం జోక్యం వంటి విషయాలపై సులభంగానే నిర్ణయాలకు రావచ్చును."

మూడవ పక్షం మధ్యవర్తిత్వ ప్రతిపాదన గురించి పాకిస్తాన్ ప్రభుత్వం యోచిస్తున్నదా అని ఒక విలేరి ప్రశ్నించగా శ్రీ భుట్టో సమాధానమిస్తూ, అన్ని సమస్యలపైనే కాశ్మీర్ సమస్యను కూడా శాంతి, స్నేహభావాల ప్రాతిపదికపైననే పరిష్కరించుకొనాలని తమ ప్రభుత్వం భావిస్తున్నదన్నారు.

పాక్ ప్రతినిధివర్గానికి ఇక్కడి నాయకత్వంలో భారత ప్రతినిధివర్గం నాయకుడు సర్దార్ స్వర్ణసింగ్ స్వాగత మిచ్చారు.

కారు ప్రమాదంలో రఘువీర మృతి

న్యూఢిల్లీ, మే 14—

భారతీయ జనసంఘ అధ్యక్షుడు డాక్టర్ రఘువీర నేడు కారు ప్రమాదానికి లోనై కాన్పూర్ ఆస్పత్రిలో మరణించారు.

ఎన్నికల సభలలో పాల్గొనడానికై డాక్టర్ రఘువీర ఫరూకాబాద్ వెడుతుండగా కాన్పూర్ సమీపంలో ఆయన ప్రయాణం చేస్తున్న కారు ప్రమాదానికి గురిఅయింది

ఇక్కడికి చేరిన సమాచారాన్ని బట్టి కాన్పూర్‌కు 12 మైళ్ళ దూరంలో వున్న మహారాజపూర్ వద్ద డాక్టర్ రఘువీర కారు ఒక చెట్టును ఢీకొన్నట్టు తెలుస్తున్నది.

ఆయనతోపాటు ఆ కారులో ప్రయాణం చేస్తున్న ఇద్దరు జనసంఘ కార్యకర్తలకు కూడా గాయాలు తగిలినవి.

ప్రమాదం జరిగిన స్థలానికి సమీపంలోనే వున్న పోలీసుపార్టీ సృహ తెలియని స్థితిలో రఘువీరను కాన్పూర్‌లోని ఒక ఆస్పత్రికి తీసుకువెళ్ళింది.

అక్కడ ఆయన సాయంత్రం 4 గంటలకు మృతి చెందారు.

రఘువీర వయస్సు 61 సంవత్సరాలు.

డాక్టర్ రఘువీర భౌతిక కాయాన్ని ఢిల్లీ తీసుకువస్తున్నట్టు, న్యూఢిల్లీలోని ఆయన నివాస గృహం నుంచి రేపు మధ్యాహ్నం 3-30 గంటలకు పూర్తిగింపుతో ఆయన దేహాన్ని అంత్యక్రియలకు తీసుకువెళ్ళనున్నట్టు ఇక్కడి జనసంఘ కార్యాలయం వారు తెలిపారు.

ఈ ప్రమాదంలో కారు డ్రైవర్ కూడా మరణించినట్టు అలహాబాద్ నుంచి వచ్చిన వార్త తెలుపుతున్నది.

డాక్టర్ రఘువీర జీవిత విశేషాలు

డాక్టర్ రఘువీర 1902 వ సంవత్సరంలో రావల్పిండిలో జన్మించారు.

డాక్టర్ రఘువీర రాజ్యాంగ పరిషత్తులో సభ్యులుగా వున్నారు. 1950 నుంచి 1962 వరకు ఆయన రాజ్యసభలో కాంగ్రెస్ సభ్యుడుగా వున్నారు.

1962 జనవరిలో డాక్టర్ రఘువీర కాంగ్రెస్‌నుంచి రాజీనామాచేసి జనసంఘంలో చేరారు. ఆ సంవత్సరం డిశంబరు నెలలో భోపాల్‌లో జరిగిన సభలో ఆయన జనసంఘ అధ్యక్షుడుగా ఎన్నికయ్యారు.

డాక్టర్ రఘువీర సుమారు నూరు గ్రంథాలు వ్రాశారు. వీటిలో సంస్కృతి రాజకీయాలకు, మతానికి విజ్ఞాన శాస్త్రానికి సంబంధించినవి వున్నవి.

న్యాయ శాస్త్రానికి, పరిపాలనకు, విజ్ఞాన శాస్త్రానికి సంబంధించిన సాంకేతిక పదజాలంతో కూడిన సమగ్రమైన ఇంగ్లీషు-హిందీ నిఘంటువును కూడా ఆయన రూపొందించారు.

ఉపరాష్ట్రపతి సంతాపం

డాక్టర్ రఘువీర మరణ వార్త తనకు చాలా విచారాన్ని కలిగించిందని తెలుపుతూ ఉపరాష్ట్రపతి డాక్టర్ జాకిర్ హుస్సేన్ నే డొక సంతాప ప్రకటన చేశారు.

డాక్టర్ రఘువీర కుటుంబానికి ఆయన తన సానుభూతిని వ్యక్తం చేశారు.

లోకసభలో జనసంఘవర్గం నాయకుని సంతాప ప్రకటన

న్యూఢిల్లీ, మే 15— జనసంఘ పార్టీ చరిత్రలో ఇటువంటి ముఖ్యమైన పరిస్థితులలో డాక్టర్ రఘువీర మరణం, ఏ రాజకీయ పార్టీకి ఎన్నడూ సంభవించనటువంటి అత్యంత దురదృష్టకర సంఘటన అని లోకసభలో జనసంఘవర్గం నాయకుడు శ్రీ యు. ఎమ్. త్రివేది నిన్న ఇక్కడ అన్నారు.

శ్రీ త్రివేది నిన్న ఇక్కడొక ప్రకటన చేస్తూ, 1953 లో డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ మృతి చెందినప్పటి దుస్థితినే నేడు దేశానికి తీవ్ర నష్టమని అన్నారు.

పెత్తందారు

"పక్కింటి పెళ్లికి..."

ప్రదేశ్ గ్రంథాలయ సంఘం స్వర్ణోత్సవాలు

శ్రీకాకుళం డివిజన్‌లో సన్నాహాలు

లోలుగు, మే 15 — శ్రీకాకుళం జిల్లాలోని, శ్రీకాకుళం డివిజనులోనున్న గ్రంథాలయ కార్యకర్తల, అభిమానుల సమావేశం లోలుగు శ్రీ సరస్వతీ గ్రంథాలయంలో జరిగింది.

జిల్లా పరిషత్ హైస్కూలు హెడ్మాస్టర్ శ్రీ ఎస్. ధర్మాచారి అధ్యక్షత వహించారు. జిల్లా సంఘ కార్యదర్శి శ్రీ వి. పార్వతీశం ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయోద్యమం గురించి మాట్లాడారు. శ్రీయుతులు వీరమళ్ళ అప్పారావు, గుంటుకు మల్లికార్జునస్వామి, కొల్లూరు సూర్యనారాయణగారలు కూడా ప్రసంగించారు. ఈ దిగువవారితో ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘం స్వర్ణోత్సవ నిర్వహణ కమిటీ ఏర్పాటు చేయబడింది.

శ్రీయుతులు లోలుగు సత్యం (అధ్యక్షులు) లోలుగు నర్సింహ అప్పారావు (ఉపాధ్యక్షులు) కొల్లూరు సూర్యనారాయణ (కార్యదర్శి). దబ్బీరు స్వయంభేశ్వరరావు, లంగ శివప్రసాద్ (సహాయ కార్యదర్శులు) దేవరపల్లి వేంకటసూర్యప్రకాశరావు (కోశాధికారి) షమ్మిన సూర్యం, గుంటుకు మల్లికార్జునస్వామి, లోలుగు రామినాయుడు, మండపాక కామేశ్వరరావు శ్రీమతి గురివాడ లక్ష్మీకాంతమ్మ (సభ్యులు) నరసన్నపేట తాలూకావంటి ఒక ఉపాధ్యక్షుని అనవసరమగు ఇతర సభ్యులను చేర్చుకొను టకు కమిటీ వారికి అధికార మివ్వబడింది.

శ్రీ జి. చంద్రశేఖరం

వెంకటగిరిలో సన్మానం

వెంకటగిరి, మే 15— ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల రిజిస్ట్రార్ శ్రీ జి. చంద్రశేఖరం ఇటీవల ఇక్కడ గ్రామీణ సహకారవ్యాపకి గిడ్డంగి భవనానికి ప్రారంభోత్సవం చేశారు.

ఈ సందర్భంలోనే చేనేత పారిశ్రామిక సహకార సంఘ కార్యాలయ మాలినభవనం, సహకార భూమి తనఖా బ్యాంకి, సహకార మార్కెటింగ్ సంఘాలను కూడా ఆయన ప్రారంభించారు.

కావన సభ్యులు శ్రీ అల్లం కృష్ణయ్య అధ్యక్షతన జరిగిన సహకార సంఘాల ప్రతినిధుల మహాసభలో ఆయా సహకారసంస్థల తరపున శ్రీ చంద్రశేఖరంగారికి సన్మాన పత్రాలు సమర్పించారు. సహకార సంఘాల తరపున ఆయనకు రజత షీల్డును కూడా బహూకరించారు.

వెంకటగిరి సమితి అధ్యక్షులు శ్రీ చంద్రశేఖరం గౌరవార్థం అల్పాహార విందుచేశారు.

తర్వాత శ్రీ వెంకటగిరి క్లబ్ ఆవరణలో పౌరమిత్ర బృందంవారు ఏర్పాటుచేసిన బహిరంగసభకు శ్రీ మంగవతి వెంకటసుబ్బయ్య అధ్యక్షత వహించారు.

క్లబ్ కార్యదర్శి శ్రీ ఎం. వెంకటరత్నం శ్రీ చంద్రశేఖరంగారికి కాళ్ళీడు శాలువను కప్పి సన్మానించారు. శ్రీ పి. వెంకటస్వామి రెడ్డి జరీ వస్త్రాలు సమర్పించారు. అనేకమంది వక్తలు శ్రీ చంద్రశేఖరం చేసిన సేవను ప్రస్తుతిస్తూ ప్రసంగించారు.

పుల్లేటికుర్రు సమితిలో స్వచ్ఛంద సేవాదళాల శిక్షణ

అంబాజీపేట, మే 15— పుల్లేటికుర్రు సమితిలోని ముంగండ, గన్నవరం గ్రామాలలో ఇటీవల మూడు రోజులపాటు గ్రామీణ స్వచ్ఛంద సేవాదళాలను ఏర్పాటుచేసి వారికి శిక్షణ నిచ్చారు.

ముంగండ గ్రామంలో పంచాయతీ అధ్యక్షులు శ్రీ సుంకర సూర్యనారాయణ, దెల్లా గన్నవరం గ్రామంలో పంచాయతీ అధ్యక్షులు శ్రీ సింగంచెట్టి కృష్ణారావు శిక్షణ తరగతులకు అధ్యక్షత వహించారు. ముంగండలో 45 మంది, దెల్లా గన్నవరంలో 40 మంది శిక్షణ పొందారు.

ఆధునిక వ్యవసాయం, పశువైద్యం మొదలయిన వివిధ విషయాలపై పంచాయతీ సమితిలోని వివిధ శాఖల అభివృద్ధి శాఖాధికారులు శిక్షణ యిచ్చారు.

రామన్నపేట సమితి అధ్యక్షునిపై చర్య

గైకొనాలని తాలూకా యువజన కాంగ్రెస్ ప్రకటన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నల్లగొండ, మే 15 — రామన్నపేట పంచాయతీ సమితి అధ్యక్షుడు, ఉపాధ్యక్షులు శ్రీయుతులు కె. వెంకట రామారెడ్డి, డి. నరసింహారెడ్డి గారలపై క్రమ శిక్షణ చర్య గైకొనాలని రామన్నపేట తాలూకా యువజన కాంగ్రెసు సంఘం ఒక కరపత్రాన్ని ప్రచురించింది.

అధ్యక్షోపాధ్యక్షులు యువజన కాంగ్రెసు అభ్యర్థులై పోటీ చేసినా పార్టీ టికెట్లను దిక్కరించి, వదంతులకొరకు కమ్యూనిస్టులతో చేతులు కలిపారని ఆ కరపత్రంలో పేర్కొన్నారు.

ఖండసారి పరిశ్రమ శిక్షణా కేంద్రం

హిందూపురంలో ప్రారంభోత్సవం

హిందూపురం, మే 15— ఈ నెల మొదటి తేదీనుంచి 31 వ తేదీవరకు శ్రీకాకుళం, విశాఖపట్నం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు, చిత్తూరు, కర్నూలు, అనంతపురం జిల్లాల నుంచి ఖండసారి పరిశ్రమలో శిక్షణ పొందడానికి హాజరైన 30 మంది గల శిక్షణ శిబిరాన్ని గవర్నమెంట్ సీనియర్ ఇన్‌స్పెక్టర్ శ్రీ కా శ్రీనివాసరావు (హైద్రాబాద్) ప్రారంభించారు.

ప్రతి మేటా 50 మంది వంతున చెరకు ఉత్పత్తిదారులైన రైతుల కిష్టంతో పైపరిశ్రమలో శిక్షణ యివ్వబడుతుందని ఈ సందర్భంగా తెలంగాణాప్రాంతం వారికి వికారాబాద్‌లోను, నల్గొండ జిల్లాలు, రాయలసీమ జిల్లాలవారికి హిందూపురంలోను శిక్షణ ఇవ్వబడుతున్నదని శ్రీ టి. జయరామ నాయుడు (హిందూపురం) అన్నారు.

ఈ శిక్షణ కేంద్రంలో అధునాతన పద్ధతులలో గవర్నమెంట్ ఖండసారి పరిశ్రమాభివృద్ధికై శిక్షణలు తమ కాలాన్ని సద్వినియోగపరచుకొని, శిక్షణానంతరం తమ ప్రదేశాలలో స్వతంత్ర సేవ చేయవలసి వుండుననికూడా ఈ సందర్భంలో తెలియజేశారు.

హైద్రాబాద్, మెదక్, నిజామాబాద్ జిల్లాల చెరకు ఉత్పత్తిదారుల నిమిత్తం 20 మంది శిక్షణలకు ఇదే విధమైన శిక్షణ వికారాబాద్‌లో నవ్వబడుతున్నదని "ఆంధ్రజ్యోతి" విలేకరికి ఇన్‌స్పెక్టర్లు తెలియజేశారు.

గాజులరేగ రిక్షా డ్రైవర్స్ సంక్షేమ సంఘానికి గ్రాంటు

కేంద్ర ఉపమంత్రి శ్రీ బి. ఎస్. మూర్తి హామీ

విజయనగరం, మే 15—కేంద్ర సమాజాభివృద్ధి, సహకార శాఖల ఉపమంత్రి శ్రీ బి. ఎస్. మూర్తికి 8 వ తేదీన విజయనగరం రైల్వేస్టేషన్‌లో గాజులరేగ రిక్షా డ్రైవర్స్ సంక్షేమ బ్లాకు సహకార సంఘం తరపున శ్రీ ఎ. ఎ ఆర్. మూర్తి వినతిపత్రం సమర్పించారు.

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రిక్షా డ్రైవర్స్ సహకార సంఘాలకు మంజూరు చేస్తున్న గ్రాంటు పథకం క్రింద గాజులరేగ రిక్షా డ్రైవర్స్ సంక్షేమ సంఘానికి కూడా 60 రిక్షాలు కొనుక్కోనడానికి రు 29 వేల గ్రాంటుగా యివ్వాలని వినతిపత్రంలో విజ్ఞప్తి చేశారు.

శ్రీ బి. ఎస్. మూర్తి వినతిపత్రానికి సమాధానమిస్తూ ప్రభుత్వం ద్వారా గ్రాంటు మంజూరు చేయించడానికి తాము తప్పక సహాయం చేస్తామని హామీ నిచ్చారు.

ఉపమంత్రి గ్రామాలలోని హరిజనుల పరిస్థితులను స్వయంగా అడిగి తెలుసుకొన్నారు.

కాకినాడలో గ్రంథావిష్కరణ సభ

కాకినాడ, మే 15— లీలాకుశుడు (విల్వమంగళుడు) ఏ ప్రాంతానికి చెందినవాడైనా, ఏ కాలానికి చెందినవాడైనా మనకు కావలసినది ఆయన భక్తి ప్రబోధమేనని, ప్రాచీన కవులు, భక్తులు, దేశ నాయకులు నేటి వారి వలె వారి చరిత్రలు వారు వ్రాసుకోనూలేదు ఇతరులచేత వ్రాయించనూలేదని, కనుకనే వారి చరిత్రలను గురించి వాదోప వాదాలు నేటికి సాగుతూనే వున్నాయని ఈ మధ్య శ్రీ వేణుగోపాలస్వామివారి ఆలయంలో జరిగిన గోవింద దామోదర్ మాధవ స్తోత్ర గ్రంథావిష్కరణ సభలో గ్రంథకర్తలైన శ్రీ పురాణపండ రామమూర్తి వివరించారు.

"లీలాశుకుడు గొప్ప విద్వాంసుడు, మహాకవి. కర్మ ప్రభావం తప్పు దారిలో పెట్టినా తిరిగి దృఢంగా ప్రయత్నిస్తే మానవుడు మంచి దారిలో నడి తరిసాధించి లీలాశుకుడు శ్రద్ధరమనకు తెలియజేస్తుంది. సంస్కృతంలో రచించబడ్డ కృష్ణకర్ణామృతం గోవింద దామోదర మాధవ స్తోత్రత మనకు లభ్యమౌతాయి. శ్రీ కృష్ణుడే లీలాశుకుడు కావడం ఆయన రచనలలోని విశిష్టత" అని కూడా ఆయన అన్నారు.

రిటైర్డు కలెక్టర్ శ్రీ సి. వి. మాధవరావు సభకు అధ్యక్షత వహించారు.

ఉభయ భాషా ప్రవీణ శ్రీ దువ్వూరి సూర్యనారాయణశాస్త్రి ప్రసంగిస్తూ నేటి పరిస్థితులలో ఆధ్యాత్మిక చింతన, గ్రంథ ప్రచారం ఎంతైనా అవశ్యకమని, సర్వులకు అర్థమగు సులభశైలిలో వ్రాసి శ్రీ పురాణపండ రామమూర్తి ప్రచురించడం ముదావహమని అన్నారు.

హరికథక రత్న శ్రీ వసుమూర్తి విశ్వనాథశాస్త్రి గ్రంథాన్ని ఆవిష్కరించారు.

శ్రీ పాలపూడి వెంకట్రావు వందన సమర్పణ చేశారు.

సోమనూరు మంచి కోయంబత్తూరు వెడుతున్న ఒక ప్యాసింజర్ బస్సు మే 11 వ తేదీన రోడ్డు ప్రక్కగా పోయి, తోల్పడిగా అదుపుతప్పి చెట్టు గురిలో ఒక వ్యక్తి దురదృష్టవశాత్తు తెలుస్తున్నది.

కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సంజీవయ్య, కేంద్రమంత్రి శ్రీ రఘురామయ్యగార్లను మొన్న హైదరాబాద్‌లో ఘనంగా ఊరేగించినప్పటి చిత్రం

ఉద్యోగులు - ఉద్యోగాలు

హైదరాబాద్, మే 15— శ్రీ ఎస్ విగిరి 20 రోజులు సెలవు మంజూరు చేశారు

శ్రీ ఎం. రామకృష్ణారావును ఖమ్మం జిల్లాలోని అన్ని సివిల్ కోర్టులకు గవర్నమెంట్ ప్లీడర్‌గా నియమించారు.

శ్రీ ఎం. వెంకటరత్నం నాయుడు, శ్రీ కాశా అల్‌తాఫ్ అహమ్మద్‌లను తాత్కాలికంగా పోలీస్ డిప్యూటి సూపరింటెండెంట్‌లుగా నియమించారు.

శ్రీ సి. చెంచు రామిరెడ్డిని గుంటూరు జిల్లాలో ఫస్ట్‌క్లాసు మేజిస్ట్రేటుగా నియమించారు.

శ్రీయుతులు ఎస్. వెంకటపతిరాజు, ఎ. వెంగళరెడ్డి, ఎం. రామచంద్రారెడ్డి, సి. రామిరెడ్డి, ఎల్. రామ సుబ్బారెడ్డిగారలను కడప జిల్లాలోను, జి. వెంకట సుబ్బారావును, తూర్పుగోదావరి జిల్లాలోను పి. బి. పి. కృష్ణరాజు, జి. వి. నారాయణరావులను పశ్చిమ గోదావరి జిల్లాలోను జి. వల్లికార్జునరావు, మహమ్మద్ గుడు సాహెబ్, బి. ఎస్. ఆర్. అంజనేయులు, వి సీతారామారావులను గుంటూరు జిల్లాలోను వై. వెంకటేశ్వరరావు, డి. ఉమామహేశ్వరరావు, ఎ. వడ్డుర ప్రసాదులను కృష్ణాజిల్లాలోను, ఎన్. రాజన్నను కర్నూలుజిల్లాలోను, ఎం. కామేశ్వరరావు పి. మస్తాన్‌ఖాన్, పి. గోపాలరెడ్డి ఎ. వెంకటరెడ్డి, కె. సిద్దారెడ్డిలను నెల్లూరుజిల్లాలోను, బి. వెంకటేశ్వరరావు, ఎం. శ్రీధరరావులను శ్రీకాకుళం జిల్లాలోను, డి. వెంకటరమణమూర్తి, ఎం. గున్నేశ్వరరావు, జె. అప్పలనరసింహంలను విశాఖపట్నం జిల్లాలోను థర్డ్‌క్లాస్ మేజిస్ట్రేటులుగా నియమించారు.

శ్రీ పి. వి. ఎస్. రాజుకు 60 రోజులు సెలవు మంజూరు చేశారు.

శ్రీ ఆర్. రామేశ్వరరావును సెలవునుంచి వచ్చాక తిరిగి అయిదవ బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ నియమించారు.

శ్రీ ఎస్ ఆర్. షాను సెలవునుంచివచ్చాక తిరిగి ఏడవ బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్‌గా నియమించారు.

శ్రీ విశ్వనాథానికు 60 రోజులు సెలవు మంజూరు చేశారు.

శ్రీ జగ్రీరామ్ యాదవ్‌ను ఏడవ బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్‌గా నియమించారు.

శ్రీ ఎస్ ఎస్. చినాయ్‌ని ఏలూరు ఎక్సయిజ్‌లో పోలీస్ డిప్యూటి సూపరింటెండెంట్‌గా నియమించారు.

శ్రీ కె. ఎం. పెర్గీస్‌కు 60 రోజులు సెలవు మంజూరు చేశారు.

శ్రీ ఎస్. బి. వెంకటపతిరాజుకు 45 రోజులు సెలవు మంజూరు చేశారు.

శ్రీ పి. వి. పవిత్రన్‌కు 27 రోజులు సెలవుమంజూరు చేశారు.

శ్రీ కె. ఆర్. పరమహంసను డిప్యూటి కలెక్టర్‌గా నియమించి, శిక్షణకై విశాఖపట్నంజిల్లాలో నియమించారు.

డాక్టర్ (శ్రీమతి) ఎస్. జాకోబ్‌ను సెలవు నుంచి వచ్చాక హైదరాబాద్ హెల్త్ ఎడ్యుకేషన్ బ్యూరోలో ఆరోగ్యాధికారిగా నియమించారు.

డాక్టర్ (శ్రీమతి) కుర్షీద్ జమాల్‌ను నిజామాబాద్ హెల్త్ క్లినిక్ స్కూలులో ఆరోగ్యాధికారిగా నియమించారు.

డాక్టర్ (శ్రీమతి) వి. ఆర్. మీనన్‌ను కాకినాడలోని ప్రసూతి, శిశు ఆరోగ్య కేంద్రంలో మహిళా వైద్యాధికారిగా నియమించారు.

శ్రీ ఐ. సాంబశివరావును అగ్రికల్చర్ ప్రొఫెసర్‌గా నియమించారు.

శ్రీ ఎస్. గంగాధర్‌ను నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు జిల్లా ఆడిటీశాఖాధికారిగా బదిలీచేశారు.

శ్రీ బి. సుబ్బరన్‌సింగ్‌ను జిల్లా ఆడిటీశాఖాధికారిగా విశాఖపట్నం (ఉత్తరం)లో నియమించారు.

శ్రీ పి సుందరేశన్‌ను సబ్ డివిజనల్ పౌరసరఫరాల అధికారిగా మహబూబాబాద్‌లో నియమించారు

శ్రీ సి. గుణేశ్వరరావును శ్రీ కోవసీనీకో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్‌లిమిటెడ్‌లో చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా నియమించారు.

శ్రీ జె పరమేశ్వరరావుకు 20 రోజులు సెలవు పొడిగించుకోవడానికి అనుమతించారు.

శ్రీ జి గోపాలరావు నాయుడుకు 60 రోజులు సెలవు మంజూరు చేశారు.

శ్రీ పి. డి. లక్ష్మీనారాయణకు 30 రోజులు సెలవు మంజూరు చేశారు.

శ్రీయుతులు ఆర్. హ్యాలయరాజన్‌ను నిజామాబాద్ జిల్లాలోను, ఎం కె. ఆర్. వినాయక్‌ను తూర్పు గోదావరి జిల్లాలోను ఎం నారాయణను గుంటూరు జిల్లాలోను థర్డ్‌క్లాస్ మేజిస్ట్రేటులుగా నియమించారు.

శ్రీ జి రామచంద్రరాజు విశాఖపట్నంలో మరో మూడేండ్లపాటు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియమించారు.

శ్రీ ఎస్. వంగమేశ్వరశర్మకు 61 రోజులు సెలవు మంజూరు చేశారు.

శ్రీ ఎస్. అక్కయ్యను, శిక్షణనుంచి తిరిగి వచ్చాక విజాయనగరం జిల్లా వ్యవసాయాధికారిగా నియమించారు.

శ్రీ జె పి నాగేశ్వరరావును కర్నూలు జిల్లా అడనపు వ్యవసాయాధికారిగా తిరిగి నియమించారు.

శ్రీ షేక్ హుస్సేన్‌ను జిల్లా వ్యవసాయాధికారిగా విజయవాడ బదిలీ చేశారు.

శ్రీ వి. కుమారస్వామి అగ్రికల్చర్ కెమిస్టుగా రాజేంద్రనగర్ బదిలీచేశారు.

శ్రీ ఎం, ఎ రహమాన్‌ను బాపట్ల వ్యవసాయ కళాశాలలో కెమిస్ట్రీ లెక్చరర్‌గా నియమించారు.

శ్రీ కె. లక్ష్మీనారాయణ సెలవు మరో 40 రోజులు పొడిగించుకోవడానికి అనుమతించారు.

మండవల్లి సమితిలో అభివృద్ధి కృషి

వివిధ కార్యక్రమాల అమలులో ముందంజ

మండవల్లి, మే 15—రుద్రపాక వెళ్లే అప్రోచ్ రోడ్డుకు శ్రీ అర్జునిల్లి విశ్వేశ్వరరావు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి కృష్ణా జిల్లా మెడికల్ ఆఫీసర్ మేజర్‌రావు, ప్రాథమిక పాఠశాల నూతన భవనానికి గురివాడ ఆర్. డి. వో. శ్రీ సుబ్బరాయుడు ఇటీవల ప్రారంభోత్సవం చేశారు.

ఈ సందర్భంలో జరిగిన ఒక బహిరంగ సభకు శ్రీ కిమ్మిలి అప్పారావు అధ్యక్షత వహించారు. రుద్రపాక పంచాయతీ అధ్యక్షులు శ్రీ పి. వేణుగోపాలరావు ఉపన్యాసకులను వేదికపైకి ఆహ్వానించారు.

మండవల్లి సమితిలో ఉత్తమ పంచాయతీగా ఎన్నికైనందుకుగాను రుద్రపాకకు ఆర్.డి.వో. వెయ్యి రూపాయలు పంచాయతీ అధ్యక్షులకి అందజేశారు.

రు 11,300 ల విలువగల పోలుకొండ సహకార పరపతి సంఘం "గిడ్డంగి" భవన నిర్మాణం పూర్తి అయింది.

1962-63 సంవత్సరానికి మండవల్లి సమితి పొదుపు ఉద్యమం కింద తనకు కేటాయించిన లక్ష్యాన్ని అధిగమించి, జిల్లాలో ప్రథమ స్థానం పొంది, రెండవసారి రోలింగ్ షీల్డ్ సంపాదించింది.

ఆకాశవాణి

శుక్రవారం, మే 17

(శక 1885 వైశాఖ 27)

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం, 6-35 ప్రసార విశేషాలు, 6-40 ఆంగ్లమున వార్తలు, 6-45 భక్తిరంజని (హైదరాబాద్ నుంచి రిలే) 6-55 మాతృకావళి, 7-00 తెలుగులో వార్తలు, 7-15 నేటి విశేషం, 7-20 గాంధీ మార్గం, 7-30 బలిజేపల్లి రామకృష్ణశాస్త్రి, 8-00 ఆంగ్లమున వార్తలు, 8-15 దేశభక్తి గీతాలు, (హైదరాబాద్ నుంచి రిలే), 8-30 హైదరాబాద్ నుంచి రిలే, మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం 1-00 రేడియో కళాశాల (హైదరాబాద్ నుంచి రిలే), 1-30 భారతదేశం - చైనా భూతం (రూపకం), 1-50 తెలుగులో వార్తలు. సా॥ 6-00 స్థానిక పరకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు 6-20 గ్రామస్థుల కార్యక్రమం, 7-00 తెలుగులో వార్తలు, 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-30 జయభేరి-రూపకం (మద్రాస్ నుంచి రిలే). 7-45 సంగీత కచేరీ (మద్రాసు నుంచి రిలే). 8-55 నేటి విశేషాలు. 9-01 ఆంగ్లమున వార్తలు. 9-15 ఇండియా అండ్ ది డ్రాగన్, 9-30 గారడీ - నాటిక (హైదరాబాద్ నుంచి రిలే). 9-45 బలిజేపల్లి రామకృష్ణశాస్త్రి. 10.30 ఆంగ్లమున వార్తలు, 10-35 వాతావరణ సూచన, జన గణ మన వసార సమాప్తి.

హైదరాబాద్-బి

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం, కార్యక్రమ వివరణ. 6-40 ఆంగ్లమున వార్తలు, 6-41 భక్తిరంజని. 6-55 మాతృకావళి. 7-00 తెలుగులో వార్తలు, 7-15 ప్రస్తుతాంశం 7-20 గాంధీమార్గం, 7-30 మారెళ్ళ శేషరావు : వయొలిన్, 7-45 జి వి. శ్రీరాములు; సితార్, 8-00 ఆంగ్లమున వార్తలు. 8-15 దేశభక్తి పాటలు : ఎస్. గోవిందదాసు 8-30 కె. శాంత. మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం (విజయవాడ నుంచి రిలే) 1-00 రేడియో కళాశాల. 1-30 జి వి శ్రీరాములు : సితార్. 1-50 తెలుగులో వార్తలు 2-00 హైదరాబాద్ బి వలె. 2-20 హైదరాబాద్ బి వలె సా॥ 6-00 స్థానిక పరకటనలు, కార్యక్రమ వివరణ. 6-05 ప్రాంతీయ వార్తలు, 7-00 తెలుగులో వార్తలు. 7-30 హైదరాబాద్ బి వలె. 7-45 కర్ణాటక సంగీత కచేరీ (మద్రాస్ నుంచి రిలే), 8-55 నేటి విశేషాలు. 9-00 ఆంగ్లమున వార్తలు. 9-30 గారడీ - (నాటిక) జన గణ మన, ప్రసార సమాప్తి.

10-15 జి. వి. శ్రీరాములు : సితార్. 10-30 ఆంగ్లంలో వార్తలు, 10-35 వాతావరణ సూచన. జనగణమన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

69.42 మీ (3855 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె, 8-00 హైదరాబాద్ ఎ వలె. మ॥ 12-30 హైదరాబాద్ ఎ వలె, 2-00 వాతావరణ సూచన, మారెళ్ళ శేషరావు : వయొలిన్. సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె. 6-20 గ్రామస్థుల కార్యక్రమం, 7-00 తెలుగులో వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-30 జయభేరి (రూపకం). 7-30 హైదరాబాద్ ఎ వలె, 9-15 ఇండియా అండ్ ది డ్రాగన్, 9-30 హైదరాబాద్ ఎ వలె, 9-45 కె శాంత, 10-30 హైదరాబాద్ ఎ వలె 10-35 వాతావరణ సూచన, జనగణమన వసార సమాప్తి.

మద్రాసు-ఎ

416.7 మీ (720 కిలోసై)

ఉ॥ 6-45 మంగళగానం, 7-05 వాద్య సంగీతం, 8-00 మధుర గీతం, మ॥ 1-00 హిందూస్థానీ సంగీతం. 1-30 గానమంజరి, 1-50 వాతావరణ సూచన. గీతమంజరి. సా॥ 5-30 క్లారినెట్ : విలయ విద్వాంసుడు. 7-45 పరూల్ సుందరం అయ్యర్ : వయొలిన్, ఎమ్ ఎస్ గోపాలకృష్ణన్ : వయొలిన్, ఉమయాల్పురం శివరామన్ : మృదంగం. 9-00 కదంబం. 9-15 వాద్య గోష్ఠి. 9-45 సంగీతామృతం : మదురై మణి అయ్యర్. 10-30 జనగణమన, వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు-బి

211.3 మీ (1,420 కిలోసై)

ఉ॥ 6-45 మద్రాస్ ఎ వలె. 7-00 తెలుగులో వార్తలు, 7-15 సంగీత మంజరి. 8-00 ఆంగ్లమున వార్తలు. మ॥ 12-00 కార్మికుల కార్యక్రమం, 1.30 ఆంగ్లములో వార్తలు. 1-40 గీతమంజరి, 1-5 తెలుగులో వార్తలు. 2-00 మధురగీతం. సా॥ 5-30 పాశ్చాత్య సంగీతం. 6-00 ఆంగ్లమున వార్తలు. 6-20 వాతావరణ సూచన, స్థానిక ప్రకటనలు, వాణిజ్య వార్తలు (ఆంగ్లం). 6-35 బి విమల. 7.00 తెలుగులో వార్తలు. 7-15 సంగీతమాల 7-30 జయభేరి-రూపకం (తెలుగు), 7 45 మద్రాస్ ఎ వలె, 8-55 నేటి విశేషం, 9-00 ఆంగ్లమున వార్తలు, 9-15 ఇండియా అండ్ ది డ్రాగన్ 9-45 పాశ్చాత్య సంగీతం, 10-35 జన గణ మన, ప్రసార సమాప్తి.

బస్సు ప్రయాణీకుల యిక్కట్లు తొలగింపు

తగు చర్యలు గైకొనగలమని మంత్రి శ్రీ గురుమూర్తి హామీ

చిలకలూరిపేట, మే 15—ప్రయాణీకుల యిక్కట్లు, బస్సు డిపో విషయం పరిశీలించి తప్పక తగు చర్య గైకొనగలనని కార్మికశాఖ మంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి మొన్న ఆదివారం ఇక్కడ మాట్లాడుతూ హామీ నిచ్చారు.

స్థానిక హయ్యర్ సెకండరీ స్కూల్ ఆవరణలో ఏర్పాటు చేసిన ఒక బహిరంగ సభలో మంత్రి ప్రసంగిస్తూ, కార్మికులకు, యజమానులకు వివాదం ఏర్పడినప్పుడు సమస్యలకు నిగక సామరస్యంగా సమస్యలను పరిష్కరించుకొనాలని ఉద్బోధించారు.

శ్రీ డి. వి. కోటేశ్వరరావు అధ్యక్షత వహించిన ఈ సభలో మునిసిపల్ టాక్స్ పేయర్స్ అసోసియేషన్‌వారు, పట్టణ పౌరులు కార్మిక యూనియన్‌వారు మంత్రికి స్వాగత పత్రాలు సమర్పించారు.

ఈ సందర్భంలో గోల్డెన్‌టుబాకో కంపెనీ కార్మికులు జాతీయ రక్షణనిధికి 116 రూపాయలు మంత్రికి సమర్పించారు. శ్రీ బత్తు రామలింగం ఆహ్వానితులకు తేనీటి విందు నిచ్చారు.

కొల్లిపర సమితి ఉపాధ్యాయ మహాసభ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తెనాలి, మే 15 — కొల్లిపర సమితి ప్రాంతం ఉపాధ్యాయుల ప్రథమ మహాసభ ఇటీవల కొల్లూరులో, విద్యాశాఖ ప్రాంతీయ డిప్యూటి డైరెక్టర్ (గుంటూరు) శ్రీ ఆదినారాయణ అధ్యక్షతన జరిగింది. 150 మంది ఉపాధ్యాయులు హాజరయ్యారు.

శ్రీ ఆర్. విశ్వనాథం అహూతులకు స్వాగతం చెప్పారు.

శ్రీ ఆదినారాయణ మాట్లాడుతూ ప్రభుత్వ నూతన విద్య కార్యక్రమాలను అమలు జరపడంలో ఉపాధ్యాయులు అధికారులతో సహకరించాలని చెప్పారు. మహాసభకు గుంటూరుజిల్లా విద్యాశాఖాధికారి శ్రీ శరభధారి ప్రారంభోత్సవం చేశారు.

ఉత్తమ పాఠశాలల కొక షీల్డు బహూకరించాలని ఆయన సూచించారు.

శ్రీయుతులు జి. సుబ్బారావు బిఎం. ఎల్. ఎ), ఎ. గోపాలకృష్ణమూర్తి (. ఉమామహేశ్వరరావు. సి. లక్ష్మీనారాయణ. టి. ప్రకాశం ప్రభృతులు ప్రసంగించారు.

అంతకుముందు ఉపాధ్యాయ సంఘం వారి సమితి అధ్యక్షుడు శ్రీ వెంకట్రావు రెడ్డికి వన్నాపత్రం సమర్పించారు. దానికి ఆయన ఉచితరీతిని కృతజ్ఞత వెల్లడించారు.

శ్రీ విశ్వనాథం వందనసమర్పణ చేశారు

మంచిర్యాల సినిమా, హోటల్ పనివారల సంఘం

మంచిర్యాల, మే 15—స్థానిక సినిమా, హోటల్స్ ఎంప్లాయీస్ యూనియన్ సభ్యుల సమావేశం శ్రీ యస్. యల్. కాంతం అధ్యక్షతన జరిగినది. ఈ దిగువ వారిని కార్యవర్గానికి ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.

అధ్యక్షులు: శ్రీ జి. సంజీవరెడ్డి (యం ఎల్. ఏ.), ఉపాధ్యక్షులు: శ్రీ యస్. యల్. కాంతం, ప్రధాన కార్యదర్శి: శ్రీ పి. రఘురాములు, సహాయ కార్యదర్శి: శ్రీ ఏ. శంకరయ్య, అర్గనైజర్ శ్రీ యస్. తంగవేలు, ట్రెజరర్ శ్రీ సి యం. నారాయణ. సభ్యులు శ్రీయుతులు పరెడిన్, ఆశాలు, పి. రాజయ్య, అబ్దుల్ అలి, శ్రీమతి గంగమ్మ.

హోటల్, సినిమా పనివారల కనీసవేతనాలు ఇంత వరకు మంచిర్యాలలో అమలుచేయకపోవడం దృష్ట్యా పనివారు అనేక బాధలకు గురిఅవుతున్నారని కాబట్టి ప్రభుత్వం వెంటనే గుర్తించి వీరికి కనీసవేతనాలు యిప్పించాలని సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించారు.

శ్రీ దామోదరం సంజీవయ్య మంచిర్యాల రాత్రి పందర్శన వివిధ కార్మిక సంస్థలు వారికి మనమైన స్వాగతం యివ్వవలసిందిగా ఏ. రమూరాములు, తదితర కార్మిక నాయకులు విజ్ఞప్తి చేస్తున్నారు.

గోదావరిపై రైలు - రోడ్డు వంతెన

ముఖ్యమంత్రికి తూర్పుగోదావరిజిల్లా యువజన కాంగ్రెస్ విజ్ఞప్తి

రాజమండ్రి, మే 15 — ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ఇటీవల ఇక్కడకు వచ్చిన సందర్భంలో ట్రావెలర్స్ బంగళాలో తూర్పుగోదావరి జిల్లా యువజన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం శ్రీయూరిన పాపాజీరావు అధ్యక్షతన జరిగింది.

శ్రీ పాలాడి అప్పారావు (కార్యదర్శి-జిల్లా యువజన కాంగ్రెస్ కమిటి) ముఖ్యమంత్రికి స్వాగతం చెప్పి, గోదావరి నదిపై రాజమండ్రివద్ద రైల్వేవారిచే నిర్మింపబడినున్న రెండవ రైలు వంతెనతోపాటు "రోడ్డు బిడ్డి" నిర్మించుటకు రాష్ట్ర ప్రభుత్వం తీవ్రకృషి సల్పవలసిందిగా ప్రత్యేక విజ్ఞప్తి చేస్తూ మెమొరాండం సమర్పించాను.

రాజమండ్రిలోని జిల్లా హెడ్‌క్వార్టర్స్ హాస్పిటల్‌లో వడకల సంఖ్యను హెచ్చించి జిల్లా అసుపత్రికి తగినట్టు అన్ని సౌకర్యములు కలుగచేస్తూ అభివృద్ధి చేయాలని, అసుపత్రి సిబ్బందిపై ప్రజలు చేసిన అవినీతి ఆరోపణలను గురించి తగిన చర్యలు తీసుకొనాలని కోరుతూ జిల్లాయువజన కాంగ్రెస్ తరపున మరొక మెమొరాండాన్ని శ్రీ పొన్నాడ శేషగిరిరావు సమర్పించారు.

ఉద్యోగ విరమణ వయస్సు

60 కి పెంచాలని విజ్ఞప్తి

జగ్గాపురం, మే 15—విశాఖపట్నం జిల్లా గంట్యాడ సమితి ప్రాథమికోపాధ్యాయ సంఘం ద్వితీయ

పోస్టు గ్రాడ్యుయేట్ ఉపాధ్యాయుల ప్రతినిధి వర్గం

వచ్చేనెలలో కలుసుకొనడానికి విద్యాశాఖ డైరెక్టర్ సమ్మతి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మే — 15 రాష్ట్ర ఉపాధ్యాయ సంఘానికి జెఎన పోస్టు గ్రాడ్యుయేట్ ఉపాధ్యాయుల ప్రతినిధి వర్గాన్ని వచ్చేనెల మొదటి వారంలో కలుసుకొనడానికి రాష్ట్ర విద్యాశాఖ డైరెక్టర్ అంగీకరించారు.

ఓల్డ్‌విద్యాలయ గ్రాంట్స్ కమిషన్ సూచించిన జీతాల స్కేల్స్‌ను పోస్టుగ్రాడ్యుయేట్ ఉపాధ్యాయులకు వర్తింపజేయాలనీ అభ్యర్థిస్తూ ప్రభుత్వానికి మెమొరాండం సమర్పించాలని గత నెలలో ఇక్కడ జరిగిన పోస్టుగ్రాడ్యుయేట్ ఉపాధ్యాయుల సదస్సు తీర్మానించినది. ఈ తీర్మానాన్ని అనుసరించి మెమొరాండం సమర్పించాలని నిర్ణయించారు.

రాష్ట్ర ఉపాధ్యాయ సంఘానికి కొత్తగా ఎన్నికయిన కార్య నిర్వాహకవర్గ సభ్యులు రాష్ట్ర విద్యాశాఖ డైరెక్టర్‌ను, శాసనమండలి సభ్యులు శ్రీ వి. పి. రామబాబారావు అధ్యక్షతన మొన్న కలుసుకున్నారు

సెప్టెంబర్ 12 వ తేదీ నుంచి జరుగనున్న మహారాష్ట్ర అసెంబ్లీ సమావేశంలో దాదాపు 35 బిల్లులు చర్చకు రాగలవని బొంబాయి వార్త.

వరంగల్‌లో రిక్రూట్‌మెంటు

సైన్యంలోకి 35 మంది ఎన్నిక

హైదరాబాద్, మే 15— సికింద్రాబాద్ ప్రాంతి రిక్రూటింగ్ కార్యాలయంనుంచి రిక్రూటింగ్ అధికారుల బృందం ఈ నెల ఆరవ తేదీనుంచి ఎనిమిదవ తేదివరకు వరంగల్‌లో సైన్యంలో చేరడానికి సంసిద్ధులయిన వందమంది అభ్యర్థులను ఇంటర్వ్యూ చేశారు. వీరిలో 35 మందిని ఎన్నిక చేశారు. వరంగల్ ప్రాంతీయ ఎంప్లాయిమెంట్ కార్యాలయంలో ఈ ఎన్నిక జరిగింది

వరంగల్ జిల్లాలోని తహసీల్దార్లతోను, బ్లాక్ డెవలప్‌మెంటు అధికారులతోను రిక్రూటింగ్ అధికారులైన కెప్టెన్ చోప్రాయి శ్రీ సుబ్రహ్మణ్యం ఈ నెల ఆరవ తేదీన చర్చలు జరిపారు. కలెక్టర్ ప్రత్యేక ఆదేశాల మేరకు ఈ చర్చలు జరిగినవి సైన్యంలో చేరడానికి ప్రజలు చూపిస్తున్న శ్రద్ధాసక్తులను గురించి వీరు సమీక్షించారు.

ఈ సందర్భంలో వరంగల్ జిల్లా స్వర్ణకారుల సమావేశాన్ని వరంగల్ పార్శ్వభాగపు వాటిక వద్ద పరిశ్రమల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఏర్పాటు చేశారు.

సైనిక విభాగంలో స్వర్ణకారులను జెఎ్సకొనడానికి గల అవకాశాలను అసిస్టెంట్ రిక్రూటింగ్ అధికారి వివరించారు.

మదురైకు మూడుమైళ్ళ దూరంలో వైగై నదిపై నిర్మించిన వంతెనకు ముఖ్యమంత్రి శ్రీ కె. కామరాజ్ మే 14 వ తేదీన ప్రారంభోత్సవం చేశారు.



గుజరాత్‌లోని కోయాలివద్ద పెట్రోలు శుద్ధి కర్మాగారానికి ప్రధాని నెహ్రూ శంకుస్థాపన చేస్తున్నప్పటి చిత్రం

"విదేశీ సహాయంపై ఎల్లకాలం ఆధారపడలేము"

ప్రజలే దేశరక్షణ బాధ్యత వహించాలని నల్గొండసభలో శ్రీ సంజీవయ్య ఉద్బోధ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, మే 15—

మనదేశం ఎక్కువకాలం పశ్చిమ రాజ్యాల సైనిక సహాయంపై ఆధారపడి వుండజాలదని, అందువల్ల రక్షణావసరాలను తీర్చడానికై వనరులను కనుగొనే బాధ్యతను ప్రజలు వహించాలని కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ దామోదరం సంజీవయ్య నిన్న నల్గొండలో జరిగిన బహిరంగ సభలో ఉద్ఘాటించారు.

ఈ సభకు పి. సి. సి. అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య అధ్యక్షత వహించారు. కేంద్ర రక్షణ పరికరాల ఉత్పత్తి శాఖ మంత్రి శ్రీ కొత్త రఘురామయ్యకూడా ఈ సభలో ప్రసంగించారు

శ్రీ సంజీవయ్య తన ఉపన్యాసం కొనసాగిస్తూ, భారతదేశ ప్రజలు రక్షణోత్పత్తి కార్యక్రమాలకు అధిక ప్రాధాన్యం ఇస్తూ, ప్రణాళికా పథకాలనుకూడా అమలు జరపాలని అన్నారు.

ఈ దేశంలోని చైనా అనుకూల శక్తులు జాతంత్రాలపట్ల జాగ్రత్తగా వుండాలనికూడా ఆయన హెచ్చరించారు.

నాయకులకు పౌర సన్మానంతోపాటు వివిధ సంస్థల తరఫున స్వాగత పత్రాలు సమర్పించారు.

కేంద్ర రక్షణ పరికరాల మంత్రి శ్రీ కొత్త రఘురామయ్య మాట్లాడుతూ, మంచు, శీతల వాతావరణాన్ని లెక్కచేయకుండా దేశాన్ని రక్షిస్తున్న భారత సైనికులకు జోహార్లర్పించారు.

నిన్న సూర్యాపేటలో 1961లో కంతుస్థావర చేయబడిన హరిజన కాలనీ ఇంకా పూర్తి కాలేదని తెలియజేయ బడినప్పుడు శ్రీ రఘురామయ్య ఆశ్చర్యం వెలిబుచ్చాడు.

ఈ విషయాన్ని తెలియజేస్తు కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ సంజీవయ్య, కేంద్ర మంత్రి శ్రీ రఘురామయ్యకు నిన్న సూర్యాపేటలో స్వాగత పత్రం ఒకటి సమర్పించారు.

సంజీవయ్య నగర హరిజన కాలనీ నివాసులు సమర్పించిన స్వాగత పత్రంలో హరిజన కాలనీ నిర్మాణానికి విరాళంగా ఇవ్వబడిన రెండు ఎకరాల భూమి ఇంకా స్వాధీనం చేసుకొన బడలేదని చెప్పారు.

కొంత వ్యవధిలో ఈ కాలనీ నిర్మింప బడుతుందని శ్రీ రఘురామయ్య తెలియజేశారు.

ఉత్తరాదినుంచి దక్షిణాదికి వస్తువుల రవాణా

చిక్కులు తొలగించడానికి రైల్వే శాఖ ఏర్పాట్లు

మద్రాసు, మే 15—1963-64 లో రాయవరం, మద్రాసు బీచ్ రైల్వే యార్డుల అభివృద్ధి నిమిత్తం రెండున్నర కోట్ల రూపాయల సొమ్మును మంజూరు చేశారు

ఈ విషయాన్ని మొన్న ఇక్కడ రైల్వేల ఉపమంత్రి శ్రీ ఎస్. వి. రామస్వామి వెల్లడిస్తూ, మద్రాసు రేవునుంచి జరిగే ముడి ఇనుము ఎగుమతులను 20 లక్షల టన్నుల నుంచి 30 లక్షల టన్నుల వరకు పెందడానికి నిశ్చయించిన దృష్ట్యా ఈ కార్యక్రమాన్ని నిర్వహించవలసివచ్చిందనితెలిపారు.

తాంబరంనుంచి విల్లుపురం వరకు 84 మైళ్ళ పొడవుగల మీటర్ గేజ్ లైన్‌లో ఎలెక్ట్రిక్ రైళ్ళు ప్రవేశపెట్టే కార్యక్రమం వచ్చే సంవత్సరం ఆఖరు నాటికి పూర్తి అవుతుందని ఆయన అన్నారు.

రైల్వే అధికారుల అంచనాల ప్రకారం దేశంలోని దాదాపు 12000 లెవెల్ క్రాసింగ్స్ వద్ద కాపలా పెట్టవలసివుంటుందని, ఈ విధమైన లెవెల్ క్రాసింగ్స్ గుజరాత్ లో హెచ్చుగా వున్నవని శ్రీ రామస్వామి చెప్పారు.

వస్తువుల రవాణా

ఉత్తరాదినుంచి మన్మాడ్, భోంట్, రాయచూడు, రేణిగుంట, ఆర్కోణంల మీదుగా దక్షిణాదిని జాలార్‌పేటకు వస్తువుల రవాణాను నుళ్ళించే విషయాన్ని రైల్వే మంత్రిత్వశాఖ పరిశీలిస్తున్నదని ఉపమంత్రి శ్రీ రామస్వామి తెలియజేశారు.

దక్షిణాదికి రవాణా అవుతున్న వస్తువులలో అత్యధిక భాగం జాలార్‌పేటకు చెన్నపట్నపున్న ప్రాంతాలకు రవాణా అవుతున్నవని, ప్రస్తుతం ఈ వస్తువులను నెల్లూరు మీదుగా రవాణాచేయడంలో చెప్పుకోతగ్గ ఇబ్బందులను ఎదుర్కొనవలసి వస్తున్నదని వస్తువుల సత్వర రవాణాకు వీలుగా ఉత్తరాది నుంచి దక్షిణాదికి మీటర్ గేజ్ ద్వారా హెచ్చుగా వస్తువులను రవాణా చేయడానికి సంకల్పించారని కూడా ఆయన తెలిపారు.

మే 14 వ తేదీన ఢిల్లీనుంచి మద్రాసు వచ్చిన రాజ్యసభ డిప్యూటీ చెయిర్మన్ శ్రీమతి వయిలెట్ ఆల్వాఆడలాయర్లు భారత సమాజ్యాకు మద్రాసు రాష్ట్ర శాఖను ఏర్పాటు చేయడానికి గల అవకాశాల గురించి చర్చించారు.

విజయవాడలో సినీతారల ఉత్సవం

మంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య అధ్యక్షతన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మే 15— రాష్ట్రపురపాలక శాఖ మంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య రేపు విజయవాడలో జరుగనున్న సినిమా తారల ఉత్సవానికి అధ్యక్షత వహిస్తారు.

రేపు ఉదయం ఆయన ఇక్కడనుంచి కారులో విజయవాడకు బయలుదేరి వెడతారు.

మంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య ఈ నెల 17 వ తేదీన విజయవాడ నుంచి గుంటూరు వెళతారు. అక్కడనుంచి అదే రోజున తెనాలికూడా వెడతారు, మున్నళ్ళపాడు రామకంపాడు గ్రామాలలో నర్యటించి 19 వ తేదీ ఉదయానికి ఇక్కడకు వస్తారు.

తెలుగు ఫిలిం తారల ప్రదర్శనోత్సవం

విరివిగా టికెట్లుకొని రక్షణ నిధికి తోడ్పడాలని విజ్ఞప్తి

విజయవాడ, మే 15—ఆంధ్ర ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ కార్యదర్శి శ్రీ పి. సుబ్బారావు ఈ విధంగా తెలియ జేస్తున్నారు.

"హైదరాబాద్‌లో లోగడ జరిగిన హిందీ తారల ప్రదర్శనోత్సవం కంటె ఎక్కువగా తెలుగు ఫిలిం తారల ప్రదర్శనోత్సవం గురించి పబ్లిసిటీ జరిగినప్పటికి టికెట్లు అమ్మే విధంలో కృషిసరిగా జరుగుటలేదని తెలుస్తున్నది. కనుక ఈ ఉత్సవాలను చూడాలని అభిలాషవదువారు విజయవాడ, కర్నూలు కేంద్రాలలో వారి వారి కలెక్టరు ఆఫీసులందుగాని, తాలూకా ఆఫీసులందుగాని టికెట్లు కొనుక్కొనగలరు. టికెట్లు అమ్మటలో కృషిజరిగినా, జరుగకపోయినా తెలుగు తలవ చిత్ర పరిశ్రమాభిమానులు అందరూ దయచేసి టికెట్లు కొని, ఈ ఉత్సవాలను జయప్రదం గావించి, మన దేశ రక్షణ నిధికి తోడ్పడ గోరుతున్నాను."

ప్రింటింగ్ టెక్నాలజీ కోర్సు

పాలిటెక్నిక్ సంస్థలలో ప్రవేశపెట్టాలని మంత్రి శ్రీ గురుమూర్తి సూచన

హైదరాబాద్, మే 15— పాలిటెక్నిక్, పారిశ్రామికశిక్షణ సంస్థలలో ముద్రణకు సంబంధించిన సాంకేతిక పరిజ్ఞానం కలిగజేసే కోర్సును (ప్రింటింగ్ టెక్నాలజీ) కూడా నేర్పాలని కార్మిక, రవాణాశాఖ మంత్రి శ్రీ వి. వి. గురుమూర్తి మొన్న ఇక్కడ సూచించారు.

ఆంధ్రప్రదేశ్ ఉత్పత్తి అభివృద్ధి మండలి నిర్వహించిన ప్రింటింగ్ టెక్నాలజీ కోర్సులో శిక్షణ పొందిన వారికి ఆయన యోగ్యతా పత్రాలను బహూకరిస్తూ ఆంధ్రప్రదేశ్ ఎన్నో రంగాలలో ముందడుగు వేసినదని, ప్రింటింగ్ పరిశ్రమ విషయంలో ఇతర రాష్ట్రాల కంటె వెనుకబడి వుండడానికి కారణం తోడడం లేదని అన్నారు.

ఈ సభకు మండలి ఉపాధ్యక్షులు శ్రీ పి. ఎల్. నరసారి అధ్యక్షత వహించారు.

ఆంధ్రప్రదేశ్ పాఠ్య గ్రంథాల ముద్రణాలయం సూపరింటెండెంట్ శ్రీ ఎస్. నారాయణరావు పీఠ్యక్రమాలు ఉపన్యాసం ఇచ్చారు.

కంపోజిటర్లకు శిక్షణ కోర్సులను ఏర్పాటు చేసినందుకు ఆంధ్రప్రదేశ్ మండలిని మంత్రి శ్రీ గురుమూర్తి అభినందించారు

దేశ ఆర్థిక వ్యవస్థ ప్రింటింగ్ పరిశ్రమ పాత్ర ప్రముఖమైనదని, అందువల్ల ఈ పరిశ్రమలో నాణ్యత, ప్రమాణం పెంపుదలకు శ్రద్ధ చూపాలని ఆయన చెప్పారు.

మండలి కార్యదర్శి శ్రీ వి. రామమూర్తి వందన సమర్పణ చేశారు.

నాగ ప్రాంత ప్రభుత్వం

మరికొన్ని అధికారాల అప్పగింతకు ఆలోచన

కోహిమా, మే 15—

నాగ రాష్ట్ర పరిపాలనను మరింత సమర్థవంతంగా నిర్వహించడానికి ఆర్థిక సంబంధమయిన మరికొన్ని అధికారాలను ఆ రాష్ట్ర ప్రభుత్వానికి త్వరలోనే దఖలు పరచగలరని అధికార వర్గాల ద్వారా తెలియవచ్చింది.

ఆర్థిక సంబంధమయిన అధికారాలను దఖలు పరచు విషయమై గత వారంలో ఇక్కడ భారత విదేశాంగ వ్యవహారాల మంత్రిత్వశాఖ ఆర్థిక విభాగం డైరెక్టర్ శ్రీ దొరైస్వామి నాగభూమి పరిపాలన వ్యవస్థముఖ్యార్థవహణాధిపతి శ్రీ షిలుఆవో అయన మంత్రివర్గ సభ్యుల సంయుక్త సమావేశంలో వివరాలను చర్చించినట్లు తెలుస్తున్నది.

ఈ నెల తొమ్మిదవ తేదీన ఇక్కడకు వచ్చిన శ్రీ దొరైస్వామి గవర్నర్ శ్రీ విష్ణు సాహేమకూడ కలుసుకొని దానికి సంబంధించిన అంశాలను చర్చించారు.

మద్రాసుకు ఆంధ్రప్రదేశ్ చక్కెర

మద్రాసు, మే 15— మద్రాసు రాష్ట్రానికి మే 16 వ తేదీలో ప్రారంభమైన నెలకు సదరకొండు వేల టన్నుల పంచదారను కేటాయించారు

అందులో ఆంధ్రప్రదేశ్‌లోని, పుదుచ్చేరి లోని ఫ్యాక్టరీలనుంచి చెరి వెయ్యి టన్నుల చొప్పున పంచదారను సరఫరా చేయవలసి వుంటుంది. మిగిలిన భాగం మద్రాసు ఫ్యాక్టరీల వల్లయి చేస్తాయి.

మైసూరు ఎం.ఎల్.ఏ. ఎన్నిక రద్దు

మైసూరు, మే 15— కిందటి జనరల్ ఎన్నికలలో మైసూరు అసెంబ్లీకి మాండ్యా నియోజకవర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందిన కాంగ్రెసు తిరుగుబాటుదారు శ్రీ జె. దేవయ్య ఎన్నిక చెల్లనేరదని ఎలెక్షన్ ట్రిబ్యునల్ మొన్న ఇక్కడ తీర్పు చెప్పింది.

శ్రీ దేవయ్య అవినీతి వర్తనులను అనుసరించిన కారణంపై ఆయన ఎన్నికను రద్దు చేస్తున్నట్టు ట్రిబ్యునల్ తెలియజేసింది.

బంగారం కంట్రోల్ ఉత్తరువుల్ల విరసన తెలపడానికి 35 మంది స్వర్ణకారులు మే 14 వ తేదీన మూడురోజుల నిరాహార దీక్షను ప్రారంభించినట్లు అమృతసర్ వార్త

వైద్య సదుపాయాలు

మెరుగుపరచడానికి రవాణా సౌకర్యాలను అభివృద్ధి చేయాలని కేంద్రమంత్రి వివరణ

న్యూఢిల్లీ, మే 15—ప్రభుత్వ ఆరోగ్యశాఖ, రవాణా అధికారుల ద్వితీయ మహాసభకు కేంద్ర ఆరోగ్యశాఖ ఉప మంత్రి డాక్టర్ డి.ఎస్.రాజు మొన్న ఇక్కడ ప్రారంభోత్సవం చేశారు.

ఈ మహాసభ ఆరు రోజులపాటు సమితి శాఖ సమక్షం నిరి అధ్యక్షతన జరుగుతుంది కడచిన సంవత్సరంలో ప్రభుత్వ ఆరోగ్యశాఖ రవాణా వ్యవస్థ అభివృద్ధిని, కృషిని ఈ మహాసభలో సమీక్షిస్తారు.

డాక్టర్ డి. ఎస్. రాజు ఈ సందర్భంలో మాట్లాడుతూ, దేశంలో అశేష ప్రజలకు వైద్య సదుపాయాలు సకాలంలో అందజేయడం విషయంలో రవాణా సౌకర్యాల ప్రాముఖ్యం ఎంతైనా వున్నదని పేర్కొన్నారు.

కేంద్ర ఆరోగ్యశాఖ తాత్కాలిక డైరెక్టర్ జనరల్ డాక్టర్ కె.ఎస్. రావు ప్రసంగిస్తూ ఉత్తర ప్రదేశ్, ఆంధ్రప్రదేశ్ లాంటి పెద్ద రాష్ట్రాలు ఆరోగ్యశాఖ రవాణా వాహనాలకు మరమ్మతులు నిర్వహించడానికి ప్రాంతీయ వర్క్‌షాప్‌ను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ప్రస్తుతం ఆరోగ్య శాఖకింద 6,500 వాహనాలు వున్నాయని, వచ్చే పది సంవత్సరాలలోను వీటిని రెట్టింపు చేయాలని ఆయన సూచించారు.

అంటు వ్యాధులను నివారించడానికి రవాణా వ్యవస్థ అభివృద్ధి చేయడం అవసరమని ఆయన పేర్కొన్నారు.

రవాణా సౌకర్యాల అభివృద్ధికి అధిక ప్రాముఖ్యత నివ్వాలని సమితి శాఖ సంచాలకుడు డైరెక్టర్ డాక్టర్ బార్లెన్ అభ్యర్థించారు.

ధరవరలు

ఇంపీరియల్ మార్కెట్

విజయవాడ, మే 15 —

[illegible]	238.00
[illegible]	2-40

[illegible] మార్కెట్

[illegible]	157 75
[illegible]	326 12
[illegible]	37 50
[illegible]	103 00

ధాన్యం

[illegible] దాన్యం 75 కి॥	27-00
కొత్తది	25-75
[illegible] యస్. 3. 3. దాన్యం ..	29-00
[illegible] 24 నెంబరు దాన్యం ..	33-00 34-00
[illegible] దాన్యం 75 .. బుగల	25-75
[illegible] అప్పుడ్డు విత్తనం 100 కి॥	57-00
[illegible] యస్. 3. 3. .. 100 కి॥	62-00
[illegible] నెంబర్లు .. 100 కి॥	73-00
[illegible] .. 100 కి॥	50-00

కొబ్బరికాయలు (1000)

[illegible]	195 00
పాతవి	235.00
[illegible]లో కొత్తవి	175.00
పాతవి	210-00
[illegible]లో కొత్తవి వెయ్యి	180 00
పాతవి	2 0-00
[illegible]లో కొత్తవి	180-00
పాతవి	215-00

ఆంధ్ర యూనివర్సిటీ ఎం. డి. డిగ్రీ పరీక్షా ఫలితాలు

వాల్తేరు, మే 15— గత ఏప్రిల్‌లో జరిగిన ఆంధ్ర యూనివర్సిటీ ఎం. డి. డిగ్రీ పరీక్షలో ఈ కింద పేర్కొన్న నెంబర్లు గల అభ్యర్థులు కృతార్థులయ్యారని రిజిస్ట్రార్ తెలియజేస్తున్నారు.

బ్రాంచి 1— బ్రాంచికల్ మెడిసిన్‌తో సహా మెడిసిన్ : 3 27 28 31 37 40 44 47 51.

బ్రాంచి 2—ఎ బాక్టీరియాలజీతో సహా పాథాలజీ : 10 52 53 55 57 58 60.

బ్రాంచి 2—బి పాథాలజీతోసహా బాక్టీరియాలజీ : 61 62 63 64.

బ్రాంచి 3-అబ్స్టెట్రిక్ మరియు గైనాకాలజీ : 13 70 71 75 77 80 86 87 91 94.

బ్రాంచి 4 ఫార్మకాలజీ మరియు థెరాపెటిక్స్ : 98 మాత్రమే

బారాబతి రాఫిల్

(ఒరిస్సా ప్రభుత్వము వారిచే అనుమతింపబడినది)

[1] బారాబతి స్టేడియం. [2] రెడ్‌క్రాస్ సొసైటీ మరియు [3] జాతీయ రక్షణ సహాయార్థం

డ్రా తేదీ 16-6-63

మాఅభీను సౌకర్యముకొరకై పూర్తిచేయబడిన ప్రీ పెయిడ్ ఫారములను దయయుంచి 31-5-63 వ తేదీకి మా కార్యాలయమునకు చేరునట్లు పంపగోర్తాము.

టిక్కెట్టు రూ. 1-00 } గ్యారంటీ ప్రయిజులు { 18 టిక్కెట్లుగల ఫారము రూ. 12-00

ఫస్టు ప్రయిజు రూ. 1,10,000

రెండు సెకండు ప్రయిజులు, రెండు థర్డు ప్రయిజులు రెండు ఫోర్తు ప్రయిజులు మరియు 840 ప్రయిజులు గలవు.

10-2-63 న జరిగిన 'డ్రా'లో మా రెండవబహుమతి విజేత ఒక పోలీసు కానిస్టేబులు వజీమణి శ్రీమతి నంబాల అత్తయ్యమ్మగారు వారికి ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖామంత్రి శ్రీ పి.వి.జి. రాజు గారిచే విశాఖపట్నములో 10-4-63 న జరిగిన సభలో చెక్కు బహూకరించబడినది.

'డ్రా'లో కలుపబడ్డటిక్కెట్టు నెంబర్లన్నియు ప్రయిజులిస్టులో ప్రకటించబడుచున్నవి అన్ని ప్రీ పెయిడు ఫారములు సకాలంలో "బారాబతి రాఫిల్" కార్యాలయానికి వచ్చినా, రాకపోయినా 'డ్రా'లో చేర్చబడునని గమనించండి టిక్కెట్లు అమ్మువారలకు, డిస్ట్రిబ్యూటర్లకు ఆకర్షణీయమైన షరతులు గలవు.

వివరములకు స్థానిక డిస్ట్రిబ్యూటర్లను సంప్రదింపుడు. లేదా ఈ దిగువ అడ్రసు వారికి వ్రాయండి.

పూళ్ళ వెంకటేశ్వర్రావు, ఛీఫ్ డిస్ట్రిబ్యూటర్, ప్రొప్రయిటర్ : చెయర్ అండ్ కో., నవరుపేట, ఏలూరు, వ.గో. జిల్లా.

బి. సి. మహంతి, గౌరవ కార్యదర్శి, బారాబతి రాఫిల్ కమిటీ, బారాబతి స్టేడియం, కటక్-5.





టినోపాల్ వాడుతే మీ యింట్లో వాడుకునే దుప్పట్లు మొదలైనవి, పెలిసిపోయి మాసిపోయినట్లు ఉండవు. టినోపాల్‌ను క్రమంగా వాడితే మాత్రమే మీ తెల్లని బట్టలు నిజంగా తెల్లగా ఉంటాయి. కనుక మీరు తెల్లని బట్టలను ఉతికిని తరువాత వాటిని టినోపాల్ తరిపిన నీళ్లలో నూదండంది—ఎల్లప్పుడూ!

క్రమం తప్పకుండా టినోపాల్ ఉపయోగించి మీ దుప్పట్లను, తలగడా గలేబులను, టేబుల్ గుడ్డలను, తువ్వాళ్లను మెరిసేలా తెల్లగా ఉంచుకోండి — ఎల్లప్పుడూ!

కొండెము టినోపాల్ తెల్లని దుస్తులను అన్నిటికన్న తెల్లగా చేయును

టినోపాల్ కె ఆర్. సెయిగి, ఎస్ ఎ. బార్, స్విట్జర్లాండ్ వారి రిజిస్టరు చేయబడిన ట్రేడు మార్కు

తయారీదారులు : సుహృద్ గైగి లిమిటెడ్ వకి వాడి, బరోడా

పోల్ డిస్ట్రిబ్యూటర్లు: సుహృద్ గైగి ట్రేడింగ్ లిమిటెడ్ పోస్ట్ బాక్స్ 965, బొంబాయి-1 బి.ఆర్.

Printed and Published by K. L. N. Prasad at Andhra Prabha Ltd., Vijayawada.
Editor: Maria Venkateswara Rao.